ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 17, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





## సామాన్యులే బంధూకులు పట్టి సాగించిన..
# చారిత్రక పోరాటం

2వ పేజీలో...



### నిజాం పాలన అంతరించిన రోజు

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:** తరతరాలుగా సాగిన నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించడానికి... స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి సామాన్యులే బంధూకులు పట్టి సాగించిన చారిత్రాత్మక పోరాటం అది. ఎందరో యోధుల త్యాగాల ఫలితమే ఈ విజయం. నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరులో జిల్లా ప్రజలు సాయుధ గెరిల్లాలుగా, నాయకులుగా అగ్రభాగాన నిలిచారు. తెలంగాణ విమోచన దినోత్సవం. స్వాతంత్ర్యం అనంతరం నిజాం రాజ్యం స్వతంత్ర దేశంగా కొనసాగాలని నాటి రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కోరుకున్నాడు. అందుకు స్వతంత్ర భారతదేశంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించింది.



## సాయుధ పోరాటంలో ఆయన చరిత్ర అజరామరం

- నైజామును ఎదురొడ్డి పోరాడిన యోధుడు
- దశాబ్దాలుగా స్వప్రాంతంలోనే.. సర్దార్‌కు దక్కని గౌరవం
- మధిర చరిత్ర పుటల్లోనేనా ఆ త్యాగధనులకు స్థానం?
- నేటి తరానికి నాటి యోధుల స్ఫూర్తి జ్ఞాపకాల జాడేది

7వ పేజీలో...

## పోరాటాల పురిటిగడ్డ బోనకల్

- ఎందరో విప్లవ వీరులను కన్న పుణ్య భూమి
- నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన నేల
- ఒకే చితిపై ఏడుగురు ఉద్యమకారుల దహనం
- నేటికీ ప్రతి పల్లెలో కనిపించే అమరుల అమరత్వపు జాడలు



బోనకల్, ప్రభాతవార్త


8 లో..



16 లో..

## గానుగ సామర్థ్యానికి మించి..
# ఉత్పత్తులు

- ఆపసోపాలు పడుతున్న పామాయిల్ ఫ్యాక్టరీలు
- అన్‌లోడింగ్ సమస్యలతో అతలాకుతలం
- కొందరికే ప్రాధాన్యత నిస్తున్నారనే ఆరోపణలు
- అలాంటిదేమీ లేదన్న మేనేజర్
- ఆధారాలు చూపిస్తున్న బాధిత ట్రాన్స్‌పోర్టర్
- లేబర్ కాంట్రాక్ట్ నిర్వహణపై ఫిర్యాదులు



**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో అన్‌లోడింగ్ సమస్య తీవ్రతరమైంది. ఎప్పుడూ వార్తల్లోకి రావడానికి ఇష్టపడని సత్తుపల్లికి చెందిన ఓ సీనియర్ కలెక్షన్ సెంటర్

## సీటీఓ ఆఫీసులో అటెండర్లదే..
# హవా!



2వ పేజీలో...

- వారి కనుసన్నల్లోనే అన్ని పనులు
- వేలల్లో జీతం.. పదిరోజులకు గాని చూడని ఆఫీస్ ముఖం
- విస్తుచెంది దందాల గుట్టువిప్పుతామంటున్న బాధితులు

**కొత్తగూడెం-ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంతో పాటు ఇప్పుడు కార్పోరేషన్‌గా ఏర్పాటు కావడంతో నగర పరిధి మరింతగా విస్తరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసుల్లో సిబ్బంది, అధికారుల దందా రాజ్యమేలుతోంది. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందాన ఆస్తులను కూడబెట్టుకుంటున్నారనే ఆరోపణలు జోరందుకున్నాయి. తోడుతున్నా కొద్దీ అక్రమాలు బయటపడుతున్నాయి. ముఖ్యంగా ఆఫీసుల్లోని ముగ్గురు అటెండర్లు నడిపిస్తున్న హవా అంతా ఇంతా కాదు..

## కమలాపురాన్ని కలవరపెడుతున్న..
# ఇసుక లారీలు



2వ పేజీలో...

- ఇసుక లారీ ఢీకొని రెండుముక్కలైన 11కేవీ స్తంభం
- స్తంభించిన గ్రామీణ రవాణా
- 4కిలోమీటర్లు నడిచి ఇంటికి చేరుకున్న విద్యార్థులు
- పోలీసులకు ఈ దుస్థితి కనిపించడంలేదా
- ఇసుకరైజింగ్ కాంట్రాక్టర్లకు సహకరిస్తున్న అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని

# సామాన్యులే బందూకులు పట్టి సాగించిన చారిత్రాత్మక పోరాటం

**(మొదటి పేజీ తరువాయి..)**

రెండు ప్రభుత్వాలు నిర్యుద్ధ సంధి చేసుకున్నాయి. కానీ ఉధృతంగా సాగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిజాం రాచరికపు పునాదులను కదిలించింది. నాటి పోరాటంలో ఉవ్వెత్తున ఉద్యమించి తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన రైతాంగంలో గాని, వెట్టి చాకిరిని ప్రతిఘటించిన పేదలు, వృత్తిదారులు అత్యాధికులు దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల ప్రజలే, నైజాం రాచరికం కూలీపోయి, ఇండియన్ యూనియన్లో తెలంగాణ విలీనమైతే, భూస్వామ్య దోపిడి అంతమవుతుందని ఆశించారు. కుల వివక్ష అంతమై తమను సైతంమనుషులుగా చూసే మరో సమాజ నిర్మాణం జరుగుతుందని నమ్మారు. అందుకే ఇండియన్ " యూనియన్ లో విలీనాన్ని స్వాగతించారు. ఆశలడియాసలైన ఈ ఘడియాల్లో ప్రజలకు కావల్సింది. సామాజిక న్యాయం, సమస్యల పరిష్కారం. అందు కోసం పోరాడే రాజకీయ శక్తులు అంతే తప్ప ఓటు బ్యాంకు రాజకీయాలు కావు. ఈ చరిత్ర తెలిసిన వారేవరికైనా సెప్టెంబర్ 17ను పాలకులు అధికారయుతంగా విలీన దినోత్సవంగా నిర్వహించడానికి ఎందుకు సిద్ధంగా లేరో సులభంగానే అర్ధమవుతుంది. ఆ పోరాట స్మృతి. నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినంగా పాటిస్తారు. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకు బ్రిటీష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ. మరాఠ్వాద. కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతుంది. ఒక వైపు దేశ్ముఖ్, జాగిర్దారులు దొరల వెట్టి చాకిరి లో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకోని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురేస్తానని విర్ర వీగాడు. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి.

ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు. ఉస్మాన్ అలీఖాన్ భారతదేశ నడిబొడ్డున క్యాన్సర్ కంతిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై, చర్య తీసుకోక తప్పదని నాటి హ హోంమంత్రి, సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నాడు. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్యసమితిని ఆశ్రయించాడు. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 13న భారతసైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకుస్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి. చరిత్రను గుర్తిస్తూ ఈ రోజున అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని పార్టీలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. అందులో ఒక్కో రాజకీయ పార్టీది ఒక్కో వాదన . పువ్వు గుర్తు వారు విమోచన దినం అని,కమ్యూనిస్టులేమో విలీన దినం మజిలీస్ పార్టీ విద్రోహదినం అని పేర్కొంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం అని పేర్కొంటున్నారు

# సీటీవో ఆఫీసులో అటెండర్లదే హవా...

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎవరికి వారు మేమేం తక్కువ కాదంటూ పోటాపోటీగా అవినీతి సొమ్మును మూటగట్టుకుంటుండడం గమనార్హం. ఒక్కమాటలో చెప్పాలంటే ఇక్కడ వీళ్ల షాడో ఆఫీసర్లుగా చలామణి అవు తున్నారని వారిగురించి తెలిసినవారు చెబుతుండడం విశేషం. మరి ఈ దందాలన్నీ సీటీవోకి తె లియదా? అంటే.. ఎందుకు తెలియదు..? అన్నీ తెలిసే జరుగుతుండడం గమనార్హం. ఇంత జరుగుతున్నా సదరు అధికారి కూడా ఏం మాట్లాడకపోవ దానికి కారణం ఏంటనుకుంటున్నారా..? ఆయన్ను కూడా ఈ త్రిమూర్తులు కావాల్సినవి ఇస్తూ మచ్చిక చేసుకుంటారట.

**- కార్యాలయం ముఖం చూడకపోయినా వేలల్లో జీతాలు..**

సీటీవో1, సీటీవో2 రెండు ఆఫీసులకు కలిసి ఆరుగురు అటెండర్లు ఉన్నారు. వీరిలో త్రిమూర్తులు మాత్రం మహా ముదుర్లు అని వీరి గురించి తెలిసిన వారు చెప్పడం గమనార్హం. సీనియర్లు కాబట్టి వీరికి జీతం రూ.50వేలకు పైగానే ఉంటుంది. ఇంత జీతం తీసుకుంటున్నా వీరు కార్యాలయానికి వచ్చి బుద్ధిగా పనులు చేసుకుంటారా? అంటే అదీ లేదు. జీతంతో పాటు ప్రభుత్వ సొమ్మును కాజేస్తూనే బయట దందాలో ఈ ముగ్గురూ ఆరితేరినట్లు తెలుస్తోంది. వారం, పదిరోజులకోసారి వీళ్లు ఆఫీసులకు వస్తే మహా ఎక్కువట. అయినా ఆఫీసు లో జరిగే కార్యక లాపాలు, దందాలు మాత్రం యథావిధిగానే జరిగిపోతుంటా యని సమాచారం. వీరు రాకున్నా ఆఫీసు పనులు జరిగి పోవడానికి ఓ ప్రైవేట్ వ్యక్తిని కూడా నియమించు కున్నట్లు తెలుస్తోంది. వీరే స్వయంగా జీతం ఇస్తూ ఆ వ్యక్తిని నియమించారంటే.. వీరి బయట ఆదాయం ఎంతుంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఆఫీసులకు సంబంధించి లావాదేవీలను నడి పించేందుకు ఆ ప్రైవేట్ వ్యక్తితోపాటు.. కారు డ్రైవర్లు కూడా సహాయపడుతుంటారు. ఇంకో విషయం ఎంటంటే.. ఈ ఆఫీసుల్లో పని చేసేవా రందరూ వీరికి సంబంధించిన వ్యక్తులు. వీరు ఏం చెబితే అది చేసేవారు కావడం గమనార్హం.ఆ అధికారికి ఏం కావాలంటే అది.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారి ఏం చర్యలు తీసుకోడా? అంటే.. ఆయన సైతం ఆఫీసుకు రావడం అంతంత మాత్రమేనని తెలుస్తోంది. దీంతో ఈ ముగ్గురు అటెండర్లు చెప్పినట్లు ఆయన సైతం వింటాడట. దానికి ఆయనకు కావాల్సినవి రోజువారీగానో, నెలవారీగానో సమకూరుస్తుంటా రనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ రోజుల్లో ఒక అటెండర్ జీతంపై మధ్యతరగతి కు టుంబం బతకాలంటేనే కష్టం.. అలాంటి రెండేళ్ల వ్యవధిలోనే ఏకంగా ఫ్లాట్లే కూడబెట్టుకుంటున్నారట. కోట్లాది విలువ చేసే ఆస్తులు సంపాదించుకు న్నారని తెలుస్తుంది.

కమర్షియల్ ట్యాక్స్ అనేది వస్త్ర, వాణిజ్య, వ్యాపార వర్గాలతో సంబంధం ఉంటుంది కనుక దాన్ని కూడా మింగేస్తున్నారనే ఆరోపనలు కూడా లేకపోలేదు. అయితే సదరుసిబ్బంది తమ చేతి వాటం ప్రదర్శిస్తూ కమర్షియల్ ట్యాక్స్లో తమ వాటాను పంచుకోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఆఫీసుల్లో వారు చేసే దందా ఏంటి..? ప్రభుత్వ సొమ్మును ఏవిధంగా బిల్లుల రూపంలో పొందుతున్నారు..?. ప్రభుత్వానికి వెళ్లాల్సిన లక్షల రూపాయల పన్నులు ఏవిధంగా పక్కదారి పడుతున్నాయి..? అధికారులను ఏవిధంగా మేనేజ్ చేస్తున్నారు..? ఆఫీసులకు రాకుండా బయట వీరు చేసే రియల్ దందా. ఏంటి..? అక్రమ సొమ్ముతో వీరు సంపాదించిన ఆస్తుల చిట్టా ఎంత..? అనే విషయాలపై పలువురు ఆరోపణలు చేస్తున్నారు.

# కమలాపురాన్ని కలవరపెడుతున్న ఇసుక లారీలు

**(మొదటి పేజీ తరువాయి..)**



కమలాపురం గ్రామాన్ని ఇసుక లారీలు కలవరపెడుతున్నాయి. వందలాది లారీలు గ్రామం మీదుగా ఇసుక రీచ్కు వెళుతున్న క్రమంలో పగలు, రాత్రి నిద్రకూడా కరువై గ్రామస్తులు ఆందోళనకరమైన జీవితాన్ని గడుపుతున్నారు. దీనికితోడు ఏలారీ ఏ ఇంటిమీదికి దూసుకువస్తుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. మంగళవారం ఉదయం ఇసుకరీచ్కు వెళుతున్న లారీ నేరుగా 11కేవీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం రెండుముక్కలైంది. తీగలపైనే ఆధారపడి విరిగినముక్క కిందికి పడిపోకపోవడం మూలంగా పక్కనే ఉన్న రెండు ఇండ్లలోని ఆవాసులు స్తంభం సరిచేసేవరకు ఇంట్లోకి వెళ్లలేకపోయారు. 11కేవీ విద్యుత్తీగలు గృహాలకు సరఫరాచేసే విద్యుత్తీగలకు తగలడంతో హై ఓల్టేజీ కారణంగా అనేక ఇండ్లలో టీవీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫ్రిడ్జలు, ఫ్యాన్లు కాలిపోయాయి. లారీ విద్యుత్స్తంభాన్ని ఢీకొన్న ఘటన మూలంగా కమలాపురం గ్రామానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఒకపక్క లోడ్చేసిన ఇసుకలారీలు, మరోపక్క లోడింగ్కు వెళుతున్న లారీలతో 220కేవీ సబ్స్టేషన్ రోడ్డు నుంచి చినరావిగూడెం వరకు ఉన్న గ్రామీణ రోడ్డు మొత్తం లారీలతో నిండిపోయింది. ఉదయం పూట బడికి బస్సులు, ఆటోలు, ఆర్టీసీ బస్సుల్లో వెళ్లిన విద్యార్థులు తిరిగి సాయంత్రం పూట ప్రజారవాణాకు అవకాశం లేకపోవడంతో ఉడతానేనినగర్ నుంచే విద్యార్థులను, ప్రయాణికులను దింపేయడంతో వారంతా కాలినడకనే బురదలో అనేక వ్యయప్రయాసలతో గ్రామాలకు చేరుకున్నారు. ఒక్క లారీ మాత్రమే ప్రయాణంచేసే వీలున్న ఈ గ్రామీణ రహదారిపై ఇసుక లారీలు వద్దంటూ కమలాపురం, కట్టుమల్లారం తదితర గ్రామాల ప్రజలు అధికారులకు మొరపెట్టుకుంటున్నప్పటికీ ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లకే మద్దతుపలుకుతూ అధికారులు గ్రామస్తులను బెదిరిస్తూ లారీల రవాణాకే సహకరిస్తున్నారు. దీనిమూలంగా సమస్య రోజురోజుకు జఠిలమవుతుంది. తమ పిల్లల ఉజ్వాళభవిష్యత్తును తాకట్టుపెట్టి ఇసుక కాంట్రాక్టర్ల ధనదాహానికి వారి జీవితాలను బలిచేయాలా అని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అడపాదడపా రోజూవారీగా వర్షం కురుస్తుండడంతో ప్రస్తుతం అంతంతమాత్రంగానే లారీలు నడుస్తున్నాయి. పూర్తిగా వర్షాలు లేనట్లయితే వందలకొద్ది లారీలు ఈ మార్గం గుండా ఇసుకరవాణా చేసే పరిస్థితి వస్తే మా జీవనం ఎలా సాగించాలని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలు ఇబ్బంది పెడుతున్నాయని, ప్రత్యామ్నాయం చూసుకోవాలని కోరుతూ లారీల రవాణాను గ్రామస్తులు అడ్డుకుంటే కేసులుపోడతామని బెదిరించిన పోలీసులకు ఈ దుస్థితి కనిపించడంలేదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విరిగిన విద్యుత్ స్తంభాన్ని ఆగమేఘాల మీద కొత్తస్తంభం వేసి విద్యుత్ పునరుద్ధరణకు ముందుకువచ్చిన ఇసుక కాంట్రాక్టర్లు స్తంభించిన రవాణా వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రయత్నం చేసిన సందర్భంలో గ్రామస్తులకు, కాంట్రాక్టర్లకు మధ్య వాగ్వివాధం చెలరేగింది. ఎట్టిపరిస్థితుల్లో మా గ్రామం మీదినుంచి ఇసక లారీలు తిరగడానికి వీలులేదంటూ గ్రామస్తులు భీష్మించుకోగా వారిపై పరుషపదాలతో కాంట్రాక్టర్లు విరుచుకుపడ్డారు. విద్యుత్ స్తంభం విరగడంమూలంగా ఇండ్లపై పడితే మాపరిస్థితి ఏంటని కాంట్రాక్టర్లను ప్రశ్నించగా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వస్తుంది.. మీకేంటి బాధ అంటూ ఎదురువాదనకు దిగడంతో గ్రామస్తులు కాంట్రాక్టర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి లారీలు తిప్పేందుకు నిరాకరించారు. చినరావిగూడెం-1, చినరావిగూడెం-2, కోడిముత్తయ్యగుంపు-1, కోడిముత్తయ్యగుంపు-2, కమలాపురం, అనంతారం, అన్నారం రీచ్లు ఏకకాలంలో గోదావరి నుంచి ఇదే గ్రామాల మీదుగా రానున్న రోజుల్లో 1.25కోట్ల క్యూబిక్మీటర్ల ఇసుకను తరలించాల్సి ఉంది. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తికావాలంటే డీషిల్ట్ విభాగంలో గోదావరి నుంచి ఇసుకను తప్పనిసరిగా వెలికితీయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇసుక రీచ్లకు గ్రామాల మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ రవాణా వ్యవస్థను ఏర్పాటుచేయాల్సిన ప్రభుత్వ శాఖలు ఎవరికివారే ఈ పని తమది కాదంటూ కాంట్రాక్టర్ల వైపే వేలెత్తి చూపడంతో వారు నిర్థయగా గ్రామాలపై లారీలతో విరుచుకుపడుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఖచ్చితంగా గ్రామీణ ప్రజల నుంచి తీవ్ర నిరసన, ఆందోళనలు వ్యక్తమయ్యే అవకాశముంది. ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్ల ఆగడాలకు పోలీలు, టీఎస్ఎండీసీ, జిల్లా అధికారులు సహకరిస్తుండడంతో వారితీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఏసొసైటీలను అడ్డుపెట్టుకొని ఇసుక కాంట్రాక్టర్లు తమ విచ్చలవిడితనాన్ని ప్రజలపై రుద్దుతున్నారో అదే సొసైటీ సభ్యుల పిల్లలకు కూడా ఈ దాష్టికానికి బలవుతున్న విషయాన్ని గుర్తిస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. ఏదిఏమైనప్పటికీ సుమారు 6కిలోమీటర్లు ప్రయాణించైనా సరే తమ భవిష్యత్తులకు బంగారుబాట వేసుకోవాలని ఎన్నో వ్యయప్రయాసలతో బడులకు, కాలేజీలకు వెళుతున్న విద్యార్థి జీవితాలను ఫణంగా పెట్టుకొని తమ వ్యాపారాలు కొనసాగించుకోవాలనుకుంటున్న ఇసుక కాంట్రాక్టర్లు సమస్య పరిష్కారంవైపు దృష్టిసారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# యూనిట్ల అనుమతులు నిర్దిష్ట సమయంలోగా ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**డిమాండ్ ను బట్టి నైపుణ్య శిక్షణ ఇవ్వాలి**

**జిల్లా స్థాయి టిజి ఐపాస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్16, ప్రభాత వార్త:**
జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టిజి ఐపాస్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో 4 జూన్, 2025 లో నిర్వహించిన గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారిగా కలెక్టర్ సమీక్షి ంచారు. ఇట్టి యూనిట్లలో గ్రానైట్, రైస్ మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరాలున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి పిదప ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు. డిగ్రీ కళాశాల, ఐటిఐ లలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏ ఏ పరిశ్రమలో ఏ ఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో, ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయినాథ్, ఆర్టీవో వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. యుగంధర్, ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

.!వైరా సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలో రేపు సాయంత్రం ఐదు గంటలకు జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఈ సభకు పార్టీ సభ్యులు రానుభూతిపరులు ప్రజలు ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖానాపురం గ్రామానికి చెందిన కుక్క వెంకటేశ్వర్లు, యాగంటి నారాయణ, యాగంటి జోగయ్య ఆనాటి సాయిధరైతంగా పోరాట ఉద్యమంలో అమరులైనారు. ఆ అమరవీరుల స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు గాలి నరసింహారావు పార్టీ జెండా ఎగుర వేశారు. అనంతరం స్థూపం వద్ద హాజరైన నాయకులు, కార్యకర్తలు పుష్పాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు, తోట



నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన చరిత్ర ఆనాటి సాయుధ రహితంగా పోరాట ఉద్యమం కుందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దున్నేవాడికే భూమి కావాలని పోరాటాలు జరిగాయని పోరాటాల ఫలితంగానే నాలుగు లక్షల ఎకరాలని పేదలకు పంచడం జరిగిందని అన్నారు. అలాంటి త్యాగాల చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. మరే పార్టీకి పోరాటాల చరిత్ర త్యాగాల చరిత్ర లేదని అన్నారు. ఇలాంటి ఘనమైన చరిత్రను చరిత్రను కలిగిన సాయుధ రైతాంగ పోరాట ఉద్యమాన్ని నేటి బిజెపి నాయకులు నిజాం రాజులకు హిందువులకు మధ్య జరిగిన ఉద్యమం అని వక్ర భాష్యం చెప్పడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన సాయిధరైతంగా పోరాట ఉద్యమం గురించి ప్రజలకు వివరించే బాధ్యత పార్టీ శ్రేణులు లౌకికవాదులు తీసుకోవాలన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం వారోత్సవాలు ముగింపు సభలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ఎం ఏ బేబీ గారు పాల్గొంటున్నారు కావున పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సేలం విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు తోట రాజ్యాలు, భాగం శ్రీకాంత్, లాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు కోసం అంబేద్కర్ నగర్ వాసులు ఆర్త నాదాలు

## మిషన్ భగీరథ నీళ్ల కోసం నిరసన.. బోరు నీళ్లతో విష జ్వరాలు, చర్మ వ్యాధులు.
## నీటిని పరీక్షలు చేయకుండానే సరఫరా చేసినట్లు ఆరోపణలు
## బోరు వాటర్ ఇస్తున్న వంకతో భగీరథ నీళ్లను బంద్ చేసిన అధికారులు
## నీళ్ల కోసం 80 కుటుంబాలు ఇక్కట్లు... పట్టించుకోని పంచాయతీ అధికారులు..

..చంద్రుగొండ ప్రభాతవార్త

గత నెల రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్న ఇంకోపక్క మాత్రం నీళ్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి మండల కేంద్రాన్ని మాత్రం వదలడం లేదు......అది..... మళ్లీ.... చంద్రుగొండ మేజర్ గ్రామ పంచాయతీలో జరగడం దురదృష్టకరం...చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామంలో అంబేద్కర్ నగర్ వాసులు త్రాగునీరు కోసం మంగళవారం రోడ్డెక్కి మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వాలని నిరసన తెలిపిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది......అంబేద్కర్ నగర్ వాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....వారు నివసించే రోడ్డులో సుమారు 80 నుండి 100 కుటుంబాలు నివసిస్తున్నారు ఎండాకాలం నీటి ఎద్దడి రావడంతో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చోరవాతో అదే రోడ్ లోని బోర్ వేయించి నీటిని అందించడంతో అందరూ అమ్మయ్య నీటి కొరత తీరింది అనుకునే లోపే బోరు నీటిని అందిస్తున్నాం అంటూ అప్పటివరకు మిషన్ భగీరథ నీళ్లు వస్తున్న నీటిని అధికారులునిలిపివేసి నారుదీంతో ఆ బోర్ నీటిని ఆ రోడ్లో ఉన్న ఇండ్లకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న క్రమంలో బురద నీటితో పాటు దుర్వాసన రావడంతో కొన్ని రోజులు వాడిన తర్వాత కొందరికి విష జ్వరాలతో పాటు చేతులపై ఒంటిపై దురదలు పొక్కులు శర్మ వ్యాధులు లాంటి రావడంతో దగ్గర్లో ఉన్న ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకున్నారు. ఒక్కరు ఇద్దరు పోయి ఆ కాలనీలోనే పదుల సంఖ్యలో దురదలు చర్మ వ్యాధులు రావడంతో ఆందోళనకు గురైై మహిళలు .. పంచాయితీ సిబ్బందికి అధికారులకు మాకు ఈ బోరు నీళ్లు వ మా ఆరోగ్యం పాడవుచున్నది మేము అనారోగ్యానికి గురవుతు న్నాము ఈ నీటిని పరీక్షలు చేయించాలి అలానే గతంలో లాగానే మిషన్ భగీరథ నీటిని అందించాలని గత మూడు



నెలలు నుండి వేడుకుంటున్న స్పందించలేదని పలువురు మహిళలు ఆరోపించినారు. దీంతో మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వాలని మంగళవారం మహిళలందరూ రోడ్డెక్కి నిరసన తెలిపారు. ... అటుగా వెళుతున్న ప్రభాతవార్త కంటపడడంతో మహిళలను సమస్యను అడగగా పలువురు మహిళలు తమ గోడును ప్రభాతవార్త ముందు వెళ్లబోసుకున్నారు. నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం కనికరం చూపడం లేదు ఈ బోర్ బురద నీళ్లు వాడటం వల్ల విష జ్వరాలు దురదలు చర్మం పై పొక్కులు వస్తున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేసినారు. అందుకే అందరం రోడ్డెక్కి బోర్ నీళ్లు వద్దు మిషన్ భగీరథ నీళ్లు కావాలని నిరసన



తెలుపుతున్నామని అన్నారు. వెంటనే అమ్మ నిలిపివేసిన మిషన్ భగీరథ పైపులైన్లు పునరుద్ధించి నీటిని అందించాలని వారు డిమాండ్ చేసినారు అలానే బోరు నీటిని పరీక్షలు చేయించిలి అసలు వీటిని వాడవచ్చునో వాడకూడదు అనిసంబంధిత అధికారులు నీటి పరీక్షలు చేయించిన తర్వాతనే గ్రామపంచాయతీలో ఈ నీటిని వాడాలని కోరినారు అయినా ఈ బోరు చుట్టు ఏ లాంటి



శుభ్రత లేదు చుట్టూ మరుగుదొడ్లు మరియు మురుగునీరు చేరటంతో నీరు కలుషితం అవుతుందని తెలిపారు. నిరసన తెలిపిన వారిలో దాసరి మనీ బడుగు కృష్ణవేణి బడుగు దీప అల్లి బుచ్చమ్మ అల్లి పావని ఎం నిర్మల బి ఆదెమ్మ శిరోమణి మైసమ్మ కుమారి బి పార్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ నీళ్లతో చేతులపై కురుపులు వస్తున్నాయిదాసరి మనీ ఈ బోరు నీళ్లు వాడటం వల్లనే నేను అనారోగ్యానికి గురయ్యాను నా చేతులపై కురుపులు దురుదలతో బాధపడుతున్నాను ఈ నీటిని పరీక్షలు చేయకుండానే సరఫరా చేస్తున్నారు అని అనుమానం ఈ నీటిని మరికొన్ని రోజులు ఇలానే వాడితే మా ప్రాణాలకి ప్రమాదం ఉన్నది .కావున మిషన్ భగీరథ నీటిని వెంటనే అందించాలని కోరుచున్నా నువామ్మో ఈ నీళ్లు మాకొద్దయ్య...ఈ రోగాలు మాకొద్దుఅల్లి బుచ్చమ్మ ఈ బోరు నీళ్ల వలన మాకు రోగాలు వస్తున్నాయి పంచాయతీ వాళ్లకు చెప్పినా పట్టించుకోవడం లేదు ఈ బోరు నీళ్లు వాడటం వల్లనే చర్మ రోగాలు వస్తున్నాయి ఈ నీళ్లు మాకొద్దయ్య ఈ రోగాలు మాకొద్దు మిషన్ భగీరథ నీళ్లే ఇవ్వాలి ఈ బోరు నీళ్లు కలుషితం అవుతున్నాయిఈ బోరు నీటిలో బురదలు వస్తున్నాయి చుట్టూ బాత్రూంలే నీళ్లు కలుషితం అవుతున్నట్లు తెలుస్తుంది ఈ నీటిని వాడటం వల్లనే మా రోడ్ లోనే పలువురికి శర్మ వ్యాధులు వస్తున్నాయి అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటిని అందించాలని కోరుచున్నానునీటి సరఫరా పై మిషన్ భగీరథ అధికారి సాయి కృష్ణ నీ సంప్రదించగాఅంబేద్కర్ నగర్ కాలనీ



వాసులకు బోరు మోటర్ నీరు ఇస్తున్న క్రమంలో మిషన్ భగీరథ నీళ్లను కొంచెం తగ్గించడం జరిగింది కానీ పూర్తిగా మిషన్ భగీరథ నీటిని నిలిపివేయలేదు అంటూ వివరణ ఇచ్చినాడు

## నేరాలు-దారుణాలు

# పాల్వంచ హీరో షోరూంలో అగ్ని ప్రమాదం

## - షార్ట్ సర్క్యూటే ప్రధాన కారణం
## - మంటల్లో దగ్ధమైన ద్విచక్ర వాహనాలు
## - రూ.20 లక్షల మేర ఆస్తి నష్టం



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 15 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్నంలో సోమవారం తెల్లవారుజామున ద్విచక్ర వాహన షోరూమ్ లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి పాల్వంచ పట్నంలో గల అయ్యప్ప దేవాలయం సమీపాన ఉన్న రాజ్యలక్ష్మి మోటార్స్ షోరూమ్ లో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున కావడంతో షోరూంలో వ్యాపించిన మంటలను, పొగను ఆలస్యంగా గుర్తించిన స్థానికులు షోరూం యాజమాన్యానికి తెలియపరచగా వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని ఫైర్ సిబ్బంది వారికి సమాచారం అందించారు. సకాలంలో షోరూం వద్దకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో అనేక ద్విచక్ర వాహనాలు కాలిపోయాయని షోరూం యజమాని తెలిపారు. ఈ ఘటన వల్ల సుమారు తమకు 20 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ ఘటనకు సంబంధించిన ప్రధాన కారణం షార్ట్ సర్క్యూట్ అయి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు.

# నాగన్నను పరామర్శించిన దయానంద్



తల్లాడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వైరా మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్నను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న దయానంద్ నాగన్న ఇంటికి వెళ్ళి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు చేసిన వైద్య పరీక్షల నివేదికను పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధురాలు సరికొండ హనుమాయమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, కటికి కిరణ్‌కుమార్, కేతేపల్లి భాస్కరరావు, బి. అంజయ్య, మణికంత, వేమిశెట్టి రమ, నేరెళ్ళ చిన్నస్వామి తదితరులున్నారు.

# ఘనంగా పాఠశాల స్థాయి జోనల్ క్రీడలు ప్రారంభం

## -జోనల్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.వెంకట్రావు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం కేంద్రంగా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల పాఠశాల స్థాయి జోనల్ క్రీడలు మంగళ,బుధవారాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం వారి సారథ్యంలో నిర్వహిస్తున్నారు. మంగళవారం జోనల్ క్రీడలను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ప్రారంభ సమావేశానికి సభాధ్యక్షులు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు మండల విద్యాశాఖ అధికారి రమ ప్రారంభోపన్యాసం చేశారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, ఆటల పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడల వల్ల విద్యార్థులు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పొందుతారని, క్రమశిక్షణ అలవడుతుందని చిన్ననాటి నుండే క్రీడలు పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. పాఠశాల విద్యలో క్రీడలకు బడ్జెట్ ప్రవేశపెట్టే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బోళ్ళ వెంకటేశ్వర్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, జగదీష్ కాలనీ రాజా శ్రీనివాస్,పీడీలు సుజాత, రమేష్, రాంబాబు, పామర్తి శ్రీను, ఉపాధ్యాయులు రాంబాబు, రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్ణశాల దేవాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలలో భాగంగా మంగళవారం భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల దేవస్థానం నందు కుట్లు కొట్టే కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని మండపం నందు వేంచేపి చేసి శ్రీకృష్ణ పెరుమాళ్లో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ అనుసారంగా యదు వంశస్తుల పెద్దలను సత్కరించుకొని గ్రామ యువత అందర్నీ భాగస్వాములు చేసి ఇట్టి కార్యక్రమాన్ని చాలా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. తదుపరి స్వామివారిని తిరువీధి సేవగా గ్రామంలోనికి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు నడుము తీసుకొని వెళ్లి తిరిగి ఆలయం నందు వేంచేపు చేశారు. ఈ కార్యక్రమం ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకట ఆచార్యులు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న యదు వంశస్థుల పెద్దలకు రూ. 516లను దేవస్థానం తరుపున పారితోషికంగా బహుకరించారు.

# ఖోఖో క్రీడలో ప్రతిభ చాటిన గురుదేవ్ పాఠశాల విద్యార్థిని అన్విత

*చర్ల, ప్రభాతవార్త :*




చర్లలోని గురుదేవ్ విద్యాలయంకు చెందిన 8వ తరగతి విద్యార్థిని సిహెచ్.అన్విత మంగళవారం భద్రాచలం లో నిర్వహించిన జోనల్ స్థాయి ఖోఖో క్రీడల్లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి క్రీడల కు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంలో మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకట రమణ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు మరియు నిర్వాహకులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు బుజ్జి బాబు ,లావణ్యలను, ఉపాధ్యాయురాలు స్వాతిని అభినందించారు. అదేవిధంగా భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గిరిజన గ్రామాలు సందర్శించిన ఐటీడీఏ అధికారులు

*బూర్గంపహాడ్/ సారపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోత పట్టి నగర్, సారపాక శ్రీరాంపురం ఎస్టి కాలనీ గ్రామపంచాయతీల లో గిరిజన ఆదివాసీ గ్రామాలు చింతకుంట, శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గ్రామలను మంగళవారం భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఆదేశాల మేరకు ప్రజలకు కావలసిన మౌలిక వసతుల వివరాలు తెలుసుకునేందుకు వివిధ శాఖల అధికారులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల ప్రజలుఅధికారుల పలు సమస్యలు తీసుకెళ్లారు. రోడ్డు సుమారు రెండు కిలోమీటర్లు, అంగన్వాడి కేంద్రం,ప్రాథమిక పాఠశాల, మినీ సబ్ సెంటర్, అంతర్గత రోడ్లు, కరెంటు, గోదావరి మంచినీళ్లు కావాలని ఆ గ్రామల ప్రజలు వివరించారు. ఆ గ్రామాల కు సరైన సదుపాయలు లేక నానా అవస్తలు,పడుతున్నామని తెలిపారు. చింతకుంట గ్రామంలో సుమారు 37 కుటుంబాలు, 148 మంది, శ్రీరాంపురం ఎస్టి కాలనీ లో సుమారు 67 కుటుంబాలు 300 మంది ఉంటారని తెలియజేశారు. మీకు కావలసిన మౌలిక వసతుల వివరాలును ఐటీడీఏ పిఓ కి పూర్తిస్థాయి నివేదిక ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారి టి మధుకర్ డి వై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఐటీడీఏ ఏ ఈ ప్రసాద్, మోతే పట్టి నగర్ అంగన్వాడి కార్యకర్త అరుణ, పలు శాఖల అధికారులు గిరిజన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఎస్పీకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా ఎస్పీ దంపతులు ధ్వజస్థంభ పీఠాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాద్రి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు శాలువాతో సన్మానించి శ్రీస్వామి వారి చిత్రపటాన్ని, లడ్డూ మహాప్రసాదాన్ని అందజేశారు. ఎస్పీ వెంట ఎస్సైలు రామకృష్ణ, సతీష్‌లు ఉన్నారు.

# దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో హెల్త్‌క్యాంపు విజయంతం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ పర్యవేక్షణలో పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రుక్మాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది వద్ద నుంచి వివిద టెస్టుల నిమిత్తం రక్తనమూనాలను సేకరించారు. సాధారణ ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు.




# టిఎల్‌ఎం మేళ .. ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచి

## -ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాలలోని బేసిక్స్ సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బోధనా పద్ధతులకు అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు తెలిసే విధంగా ఉపయోగపడటానికి టిఎల్‌ఎం మేళ ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచిగా పనిచేస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనములో ఏర్పాటుచేసిన టిఎల్‌ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారుచేసిన చిత్రాలను ఆయన పరిశీలించిన అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భద్రాచలం,దమ్మపేట, ఇల్లందు డివిజన్ పరిధిలో నిర్వహించిన టి.ఎల్.ఎమ్ మేళాలలో పాల్గొని అత్యుత్తమంగా ఎంపిక అయినా పే సెంటర్ స్కూల్స్, ఏపీఎస్, జిపిఎస్ 54 పాఠశాలలో పనిచేయుచున్న 110 మంది టీచర్లు వివిధ రకాల ఆకృతులతో తెలుగు, గణితం, ఇంగ్లీష్ సంబంధించిన 1432 చిత్రాలు విద్యార్థులకు బేసిక్స్ సులభమైన పద్ధతిలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందించిన సృజనాత్మక బోధన అభ్యాస సామాగ్రి ఈ మేళా యందు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచిందని, విద్యార్థినీ విద్యార్థులు వివిధ అంశాలను నేర్చుకునే వీలుగా రూపొందించిన అభ్యాసన పద్ధతులు సులభమైన రీతిలో అర్థమయ్యేందుకు ఎంతో ఉపయోగ పడేవిధంగా ఉన్నాయని అన్నారు. ఇలాంటి మేలాల ద్వారా ఉపాధ్యాయులలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికితీయడమే కాకుండా నూతన అంశాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నెగ్గుకు రావాలంటే అధునాతనమైన ప్రతి అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గత సంవత్సరం 228 పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించడానికి బేసిక్ నైపుణ్యాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉద్దీపకం వర్క్ రూపొందించడంతో 92 శాతం విద్యార్థులు సులభంగా ఆకృత్యాలు చిత్రాలు పదాలు నేర్చుకున్నారని, ఈ సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒకటి రెండు తరగతులకే కాక ప్రైమరీ లెవెల్ లో కూడా 25 వేల ఉద్దీపకం వర్క్ బుక్2 పుస్తకాలు పంపిణీ చేశామని, వాటిలోని తెలుగు, ఇంగ్లీష్ ,గణితం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలు సులభంగా విద్యార్థులు అవగాహన కల్పించుకోవడానికి ముందుగా ఉపాధ్యాయులకు ఉద్దీపకం వర్క్ బుక్2 లోని సారాంశాలను సృజనాత్మక చిత్రాల ద్వారా అవగాహన కల్పించడానికి ఈ మేళా నిర్వహించామని, జిల్లా స్థాయిలో అత్యుత్తమంగా టిఎల్‌ఎం మేళాలో తెలుగు, గణితం, ఇంగ్లీష్ విభాగాలలో సబ్జెక్టుల వారిగా ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయుల బృందానికి మొదటి నగదు బహుమతి రూ 5000, రెండవ బహుమతి రూ 3000, మూడవ బహుమతి 2000 లతో పాటు మెమెంటోలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఏసీఎంవో రమేష్, రాములు, ఏ టి డి వోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, ఏవో నారాయణరెడ్డి, కృష్ణార్జున, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసిన మంత్రి తుమ్మల
- భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్





**కొత్తగూడెం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి ర్నామోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు డిల్లీలో ర్నామోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటి సర్వే చేసినందుకు ర్నామోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనుకూలంగా లేదనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి ర్నామోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్.. ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారి శ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.ఢిల్లీ పర్యటన లో భాగంగా కేంద్ర భారీ పారిశ్రామల, ఉక్కు మంత్రి హెచ్. డి కుమారస్వామి ని కలిసిన కలిసిబయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోగా ఈ అంశంపై త్వరలోనే సమావేశం అవుదామని కేంద్ర మంత్రి కుమార స్వామి తెలిపారని మంత్రి స్పష్టం చేశారు.

# క్రీడలు శారీరక దృడత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి

- పోటీలను ప్రారంభించిన జీఎం పర్సనల్ కిరణ్‌కుమార్




**కొత్తగూడెం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:** సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కార్పొరేట్ , కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఏరియా లెవెల్ బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్, షటిల్ బ్యాట్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ లెవెల్ లోనే కాకుండా కోల్ ఇండియా లెవెల్ కూడా పతకాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం క్రీడా కారులకు 202526 సంవత్సరం కి సంబంధించిన ఏకరూప దుస్తులను, క్రీడా సామగ్రిని అందించారు. అనంతరం బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్, షటిల్ బ్యాట్మింటన్ వివిధ విభాగాలలో పోటీలు నిర్వ హించారు. బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ గెలు పొందిన క్రీడాకారులను ఈ నెల 23, 24 తేదీలలో భూపాలపల్లి ఏరియాలో మరియు షటిల్ బ్యాట్మింటన్ పోటీలలో గెలుపొందిన క్రీడా కారులను ఈ నెల 25, 26 తేదీలలో ఆర్‌జి3 ఏరియాలో లో జరిగే కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఈఈ సెల్) ఏ.జే. మురళీధర రావు, డిజిఎం (పర్సనల్) కేసా నారాయణ రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షులు ఆర్. కేశవ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరి ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ఎస్. పితాంబర రావు , డివై.పిఎం అండ్ హనరరీ సెక్రటరి కే.సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.నితిన్ కుమార్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ అండ్ పవర్ లిఫ్టింగ్, షటిల్ బ్యాట్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రెల్లి సంఘం కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:** కొత్తగూడెం పట్టణం 22 వార్డులోని నయాం ఖురేషి ఆఫీస్ సందులోని రెల్లి సంఘం కమ్యూనిటీ హాల్ కు మంగళవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు.సుమారు రూ 5 లక్షల స్వంత నిధులతో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నారు. ఎన్నికల హామీలో భాగంగా బస్తి లో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బస్తిలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ లో ఈ హాల్ నిర్మిస్తున్నామని, తొలుత దీన్ని రూ 3 లక్ష ల తో నిర్మించాలనుకున్నామని, అవి సరిపోక పోవడం తో రూ 5 లక్ష లతో నిర్మిస్తున్నట్లు రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలు అందరు తమకు ఎంతో మద్దతుగా నిలిచారన్నారు. త్వరలో నే కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి అవుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వల్లపోతు సాయిబాబా ధర్మరాజు, గణేష్ ,సాంబశివ,బండి, ప్రసాద్, దుర్గారావు, జయశ్రీ, హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.






# హత్యకేసులో నింధితుడికి పదేళ్లు జైలుశిక్ష

- సీఐలు, న్యాయవాదిని అభినందించిన ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:** కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 16:హత్యకేసులో నింధితుడికి పదేళ్లు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం గాజుల రాజం బస్తీకి చెందిన బడికెల నరేష్ ఫిర్యాదు ప్రకారం... కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ఏరియాలో 2022 అక్టోబర్ 24వ తేదీన, రాత్రి 7.50 గంటల సమయంలో సంతోష్కుమార్ అలియాస్ బాబీ అనే వ్యక్తి ఆర్కె సూపర్ మార్కెట్ పక్కన ఉన్న రాకేష్ పాన్ షాపు వద్ద సిగరెట్ ప్యాకెట్ తీసుకున్నాడని, పాన్షాపులో రాకేష్ కు డబ్బులు ఇవ్వకుండా గొడవ పడుతుండగా, పక్కనే ఉన్న సంతోష్ స్నేహితుడు సాయికుమార్, సంతోష్ కుమార్‌ను సీరియస్‌గా డబ్బులు ఇవ్వమని గట్టిగా మందలించాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. పెనుగులాటలో సంతోష్‌కుమార్ తలకు బలమైన గాయమై, తీవ్ర రక్తస్రావంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై సాయికుమార్ అలియాస్ జగడం సాయి తన సోదరుడయిన సంతోష్ కుమార్‌ను హత్య చేసినట్లు నరేష్ ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐ అబ్బయ్య కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. 15 మంది సాక్షుల విచారణ అనంతరం, నేరం రుజువు కావడంతో సాయికుమార్ కు పది సంవత్సరాలు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడేందుకు కృషి చేసిన సీఐలు అబ్బయ్య, శివప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీలను ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# సేవాసమితిలో శిక్షణ పొందిన మహిళలకు రేపు రాత పరీక్షలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:** సింగరేణి సేవాసమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ మొదలగు వృత్తి శిక్షణలు పూర్తి చేసిన మహిళలు ఈ నెల 18 వ తేదీ (గురువారం) ఉదయం 09.00 గంటలకు సిఈఆర్ క్లబ్ రుద్రంపూర్ నందు రామవరం, రుద్రంపూర్, ధన్బాద్, గౌతంపూర్ సేవా సెంటర్లలో శిక్షణ పొందిన వారికి రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుంది . అలాగే సత్తుపల్లిలోని పీవీ నరసింహారావు కాలనీ సేవా సెంటర్ లో శిక్షణ పొందిన మహిళలకు షాపింగ్ కాంప్లెక్స్ పీవీ నరసింహారావు కాలనీ నందు సాయంత్రం 03.00గంటలకు, జలగం నగర్ సేవా సెంటర్ లో శిక్షణ పొందిన మహిళలు ఆఫీస్ నందు సాయంత్రం 04.00 గంటలకు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. శిక్షణ పొందిన మహిళలు పై తెలిపిన వేదికలలో జరిగే వ్రాత పరీక్షలకు తప్పకుండా హాజరు కావాలని, పరీక్షకు వచ్చే మహిళలు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొనిరావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి.మధురవాణిలు సంయుక్తంగా ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# కొత్తగూడెంలో ఎన్.ఐ.ఏ తనిఖీలు?

- పట్టుబడ్డ ఉగ్రవాది ఇన్‌స్టాలో కొత్తగూడెం యువకుడి ఫోటో
- తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఆకస్మిక సోదాలు

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:** వైజాగ్ చెందిన ఒక వ్యక్తి సోషల్ మీడియాలో మతపరమైన అంశాన్ని పోస్ట్ చేయడంతో కొత్తగూడెం కి చెందిన ఇద్దరు ఆయా పోస్టులను సమర్థిస్తూ లైక్ చేయడంతో కొత్తగూడెంలో ఈ విషయంపై ఆరా తీయడానికి ఎన్ఐఏ బృందం చేరుకొని తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఐదు నెలల క్రితం ఫేస్ బుక్‌లో పోస్ట్ చేసిన పోస్ట్ కి లైక్ చేసినందుకు ఈ ఇద్దరికీ ఎవరైనా అసాంఘిక శక్తులతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ ఇంకా కొనసాగుతుంది విచారణలో భాగంగా కొత్తగూడెం మధురబస్తీకి చెందిన ఒక యువకుడు ఇంట్లో, పాల కేంద్రంలోని హీరో హోండా షోరూం వెనక నివాసం ఉంటున్న మరో ఇంట్లో ప్రస్తుతం ఎన్ఐఏ అధికారులు సోదరులను కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు గోప్యంగా ఉంచుతున్నారు.




# రెండవ రోజు రైతులకు భోజన సదుపాయం

- సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్న కాంపెల్లి కనకేష్ పటేల్
- ప్రారంభించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



యూరియా బస్తాల కోసం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద ఉదయం నుండి క్యూ లైన్లో వేచి ఉంటున్న 250 మంది రైతులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ రెండవ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. భోజనాలు చేయడానికి వచ్చినటువంటి రైతులకు పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గల దివ్యశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని తోట సతీష్ రెండు రోజుల నుండి ఉచితంగా మినరల్ వాటర్‌ను సప్లై చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి నిన్నటి నుండి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రాబోయే రోజులలో పాల్వంచ సొసైటీ ఆఫీస్ వద్ద యూరియా అందించే ప్రతిరోజు ఇలాగే భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చూసిన తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సమాజంలోని సహృదయం గల దాతలు యూరియా బస్తాల కోసం వేచి ఉంటున్న రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈరోజు రైతుల భోజనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినటువంటి పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ... గత 45 రోజులుగా యూరియా కోసం రైతులు సొసైటీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, రైతులకు సరిపడా యూరియా అందించడం ఈ ప్రభుత్వానికి సాధ్యపడటం లేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని, రైతుల పడుతున్న బాధను చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి తన వంతుగా చేతనైన సహాయం చేయాలనె ఉద్దేశంతో తన సొంత డబ్బులతో రైతులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని వారికి రైతుల తరపున, బిఆర్ఎస్ పార్టీ తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుముళ్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గజ్జెల రితిక్, కొండే మనోజ్, కూరెల్లి మురళి మోహన్, ఆలి, సిహెచ్ ప్రవీణ్ , కొమ్మాలపాటి నిఖిల్, గడ్డం శ్రీకాంత్, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు క్షౌర వృత్తికి పేటెంట్ హక్కు కల్పించాలి.

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*

కుల వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న నాయి బ్రాహ్మణల క్షౌర వృత్తికి ప్రభుత్వం పేటెంట్ హక్కు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ డిమాండ్ చేసారు. వరల్డ్ బార్బర్స్ డే సందర్భంగా పాల్వంచ కేటీపీయస్ బీసీ అసోసియేషన్ హాల్ నందు పాల్వంచ పట్టణ అధ్యకుడు ఉప్పెర్ల పుల్లారావు అధ్యక్షతన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన రవీందర్ నాయి బ్రాహ్మణ జెండాను ఆవిష్కరించి, వీరి కులదైవమైన ధన్వంతరి నాయి మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబడి వున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఆర్ధికంగా వెనుకబడిన మాకు ఋణాలు మంజూరు చేసి ఆదుకోవాలని స్పష్టం చేసారు. ఇపుడిపుడే చిన్న చిన్న బార్బర్ షాపులు పెట్టుకొని పొట్టపోసుకుంటుంటే రోకలిపోటులా కార్పొరేట్ సంస్థల రూపంలో అన్య కులస్తులు పెద్ద పెద్ద బ్యూటీ సెలూన్ షాపులు ఓపెన్ చేసి ఆర్థికంగా



దెబ్బతీయడమే కాకుండా మా పొట్టలు కొడుతున్నారని అన్నారు. మా జీవనోపాధికి ప్రమాదం ఏర్పండిందని, మేము ప్రజలకు సేవను వృత్తి రూపంలో కొనసాగిస్తూ మానవ పుట్టుకలో, పెళ్లిల్లో, చావుల్లో ముందుండి సేవ చేసే మాకు క్షౌర వృత్తి లో పేటెంట్ హక్కును ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేసారు. నాయి బ్రాహ్మణులు పూర్వం వైద్య వృత్తి అయిన ఆయుర్వేదంలో, వాయిద్యంలో, మంత్రసాని తనంలో ప్రతి సేవలోను సేవ చేసి జీవనం సాగించామని గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో సోములపల్లి బాలక్రిష్ణ, దేవరకొండ శ్రీనివాసరావు, శ్రీ రాములం ఉదయ్ కుమార్, మురళి, రాంప్రసాద్, సమ్మెట రాజు, అవధూర్తి వంశీ, మహేష్, నేలపట్ల శ్రీనివాస్, క్రిష్ణ, శ్రీను, మాడుగుల సాయి, శ్రీను, మణికుమార్, మోహన్, చంద్రగిరి తేజ, ఉప్పెర్ల సురేష్, నవీన్ తదితరులు పాల్లొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- వసతిగృహాలను తనిఖీ చేసిన డిఎస్సిడిఓ

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఎస్సి డెవలప్మెంట్ అధికారి శ్రీలత సిబ్బందిని ఆదేశించారు. పాల్వంచ పట్టణంలోని ఎస్సి బాలిక, బాలుర వసతి గృహాలను మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వసతి గృహంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. కళాశాల బాలికల వసతి గృహం పాల్వంచ, కళాశాల బాలుర వసతి గృహం పాల్వంచ లో ఆమె తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు భోజన సదుపాయాలపై విచారించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట జగన్నాథపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజు , సహాయ సాంఘిక సంక్షేమ అధికారి హనుమంతరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీకొట్టిన బొగ్గుటిప్పర్ - వ్యక్తి మృతి

*రుద్రంపూర్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*

వెనుక నుంచి వస్తున్న లారీ అతివేగంగా ఢీ కొట్టడంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రుద్రంపూర్ నుండి ద్విచక్ర వాహనంతో కొత్తగూడెంకు వస్తున్న క్రమంలో ఆటోడ్రైవర్ కలాతురి వేణుగోపాల్ (49)ను బొగ్గు లారీ ఢీకోనడంతో తీవ్రంగా గాయపడి మరణించిన ఘటన రామవరం టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం హనుమాన్ బస్తీకి చెందిన కలాతురి వేణుగోపాల్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. సాయంకాలం రుద్రంపూర్కు ద్విచక్ర వాహనంపై వేణుగోపాల్ వెళ్లి కూరగాయాలు తీసుకుని వస్తున్న క్రమంలో త్రీఇంక్లైన్లో వెనక నుండి వస్తున్న లారీ ఢీకోట్టింది. ఈ ప్రమాధంలో ద్విచక్ర వాహనంపై ఉన్న వేణుగోపాలు తలకు, చాతికి, నడుముతో పాటు పలచోట్ల తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న టూటౌన్ సీఐ ప్రతాప్ క్షతగాత్రుడిని అంబులెన్స్లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే తీవ్రంగా గాయపడిని వేణుగోపాల్ ఆస్పత్రికి చేరుకున్న కొద్దిసేపటికే మరణించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకునక్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రతాప్ తెలిపారు. ప్రమాధానికి కారణమైన లారీరి, డ్రైవర్ను పోలీసు స్టేషన్ కు తరలించారు.



# కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల లోగో ఆవిష్కరణ

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపనకు 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 28న జరగనున్న స్వర్ణోత్సవ వేడుకల కోసం రూపొందించిన ప్రత్యేక లోగోను ఘనంగా ఆవిష్కరించారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ చక్రవర్తి, రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఖాదర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత సిబ్బంది పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. లోగో ఆవిష్కరణ అనంతరం పలువురు ప్రసంగిస్తూ స్వర్ణోత్సవ వేడుకల ను విజయవంతంగా నిర్వహించడానికి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రిటైర్డ్ టీచర్ చక్రవర్తి మాట్లాడుతూ, ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ,.ప్రదీప్ కుమార్, వెంకటరత్నం, శ్రీనివాస్ కుమార్, ఏం. సత్య నారాయణ మొదలైన పూర్వ ఉపాధయుల తో పాటు వివిధ కమిటీలలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గద్దల రమేష్‌ను అభినందించిన పొదెం వీరయ్య

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



టీపీసీసీ స్టేట్ కన్వీనర్‌గా నియమితులైన గద్దల రమేష్‌ను జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు పోదేం వీరయ్య ప్రత్యేకంగా అభినందించారు. భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు, అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య నీ భద్రాచలంలోని వారి నివాసంలో మంగళవారం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య ఇటీవలే టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా గద్దల రమేష్ నీ శాలువాతో సత్కరించి అభినందించారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



శ్రీ వైష్ణవ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాత పాల్వంచ శ్రీ అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సోమవారం రాత్రి దేవాలయం పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, ఉట్టి కొట్టడం వంటి పూజలు చేశారు. ప్రముఖ డాన్స్ మాస్టర్ డప్పు రాము నేతృత్వంలో బాలికలచే సాంప్రదాయ నృత్యాలు చేయించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు కిలారి సుజాత, బర్ల అన్వేష్, శంకర్ రెడ్డి, కొండపల్లి నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటంలో ఆయన చరిత్ర అజరామరం





నైజామును ఎదురొడ్డి పోరాడిన యోధుడుదశాబ్దాలుగా స్వప్రాంతంలోనే ..సర్దార్..కు దక్కని గౌరవంమధిర చరిత్ర పుటల్లోనేనా ఆ త్యాగదనులకు స్థానం?నేటి తరానికి నాటి యోధుల స్ఫూర్తి జ్ఞాపకాల జాడేది నిజాం నియంతృత్వ బానిసృంకలాలకు వ్యతిరేకంగా హిందూ ముస్లింల ఐక్యతతో తెలంగాణ విముక్తి పోరాటానికి తొలి అడుగేసిన ఉద్యమ కెరటం సర్దార్ జమలాపురం కేశవ రావు.. విద్యార్థి దశలోనే స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో నైజాం కు వ్యతి రేకంగా పోరాడేందుకు సిద్ధమ య్యాడు.. తెలంగాణ విముక్తి కోసం ఒకవైపు స్వాతంత్ర సంబరాలు జరుపు కుంటున్న తరుణంలో అజ్ఞాతంలో నిజాం కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన నాయకుడు జమలాపురం కేశవరావు... పుట్టింది జమీందారు కుటుంబంలోనైనా నమ్మిన సిద్ధాం తాలకు కట్టుబడి హైదరాబాద్ స్టేట్ విముక్తి కోసం జైలు జీవితాన్ని గడిపిన వ్యక్తి శక్తి ఆయన.. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రావి నారాయణరెడ్డి, మాజీ ప్రధాని పివి నరసింహారావు హయగ్రీవ చారి జలగం వెంగళరావు శీలం సిద్ధారెడ్డి చొక్కా రావు వంటి ప్రముఖులు కూడా కేశవరావు తో పనిచేసిన వారే... కాంగ్రెస్ అంటే కత్తులు దూసే కమ్యూనిస్టులు కూడా నిష్కలంక పోరాట యోధుడిగా ఆయనను అభిమానించేవారు అంటే అతిశయోక్తి కాదేమో.. ఉద్యమాల పురిటిగడ్డ గా మధిర పేరుకు సార్ధకతను నిలిపిన ఇలాంటి మహా నాయకులకు అధికారికంగా నేడు వర్ధంతిని జయంతిని నిర్వహించే పరిస్థితి లేకపోవడం... ఆధునిక నాయకుల కు అందలమెక్కించే రీతిలో కనీసం వీరి విగ్రహాలను కూడా నియోజకవర్గంలో ఏర్పాటు చేయకపోవడం నాటి యోధులకు నేటి తరం ఇస్తున్న (అ) గౌరవం.

**మధిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం లో 1908 సెప్టెంబర్ 3న వెంకట రామారావు వెంకట నరసమ్మ దంపతులకు తొలి సంతానంగా జమీందారీ కుటుంబంలో కేశవరావు జన్మించారు. ప్రాథమిక విద్యను ఎర్రుపాలెం గ్రామంలో పూర్తిచేసి ఉన్నత విద్యాభ్యాసానికి హైదరాబాద్ కు వెళ్లి నిజాం కళాశాలలో చదువుతున్న సమయంలో నిజాం నిషేధించిన వందేమాతర గీతాలాపన కు వ్యతిరేకంగా తన తోటి మిత్రులతో ఉద్యమానికి తొలి పునాది వేసిన యువకుడు కేశవరావు. 1930లో మహాత్మా గాంధీ విజయవాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించేందుకు వచ్చినప్పుడు ఆయనను కలిసి పొందిన స్ఫూర్తితోనే స్వాతంత్ర పోరాటంలో నిజం వ్యతిరేక పోరాటంలో సత్యాగ్రహం ఆయుధంగా అడుగులు వేశారు. నాటి ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాలలో పాదయాత్ర ద్వారా నిజాం నిరంకుశ విధానాలను కళ్ళారా చూసి చలించి పోయిన ఆయన ఆదివాసీలు గిరిజనులు పేద ప్రజల్లో చైతన్యాన్ని నింపేందుకు గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా యువతను ఉద్యమం వైపు నడిపించారు. స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ఆనాడు మద్రాస్ రాష్ట్రంలో ఉన్న ఆంధ్ర ప్రాంతం లో కొనసాగుతున్న స్వాతంత్ర ఉద్యమ ప్రభావంతో స్టేట్ కాంగ్రెస్ ఏర్పాటు 1938లోనే బీజం ,పడగా తొలి అధ్యక్షుడిగా ఎన్నికైన జమలాపురం కేశవరావు 1938 సెప్టెంబర్ 24న నిజాం కు వ్యతిరేకంగా మధిరలో సత్యాగ్రహ దీక్షకు చేపట్టాలని గోవిందరావు నాయక్, రావి నారాయణ రెడ్డి లతో కలిసి నిశ్చయించుకున్నారు. ఆరోజు మధ్యాహ్నానికి మధిర పట్టణం వీధులన్నీ జన సందోహంతో నిండిపోగా నిజాం పోలీసులు మోహరించడం జరిగినట్లు చరిత్ర. పోలీసులు సత్యాగ్రహాన్ని అడ్డుకోవాలని పట్టుదలతో ఉన్నతర్ణణ లో ఒక్కసారిగా జనం మధ్యలో నుండి రైతు వేషం వేసుకొని వచ్చి సత్యాగ్రహ వేదికపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ధీశాలి సర్దార్ జమలాపురం కేశవరావు. ఈ చర్యతో ఆయనను అరెస్టు చేసిన నైజం పోలీసులు 18 నెలలపాటు కారాగార శిక్ష అనుభవించేలా చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తన ఆలోచన విధానాన్ని ఉద్యమ పోరాటపు స్ఫూర్తిని మార్చుకోని కేశవరావు గాంధీజీ అడుగుజాడల్లో నైజాం వ్యతిరేక పోరాటాన్ని కొనసాగిస్తూ వచ్చారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని గ్రామ గ్రామాన ప్రచారం చేసిన కేశవరావు 1947 ఆగస్టు 7న మధిరలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సత్యాగ్రహాన్ని నిర్వహించారు. నిజం వ్యతిరేక పోరాటంలో మైలురాయిగా నిలిచిన ఈ సత్యాగ్రహం తో ఆగ్రహానికి గురైన నైజం ఆయనను అరెస్టు చేసి రెండేళ్ల పాటు కారాగారంలో బంధించారు. ఈ సమయంలో ఆయన అనుచరులైన బొమ్మ కంటిసత్యనారాయణ, హయగ్రీవ చారి, వట్టికోట రామకోటయ్యలను ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. భారతావని స్వేచ్ఛ గాలులు పీల్చుతున్న క్రమంలో జమలాపురం కేశవరావు లాంటి ఎందరో మహా నాయకులు నైజం నిర్బంధంలో జైలు జీవితం గడపడం ఇక్కడ గుర్తించాల్సి న విషయం. నిజాం స్టేట్ రాజకీయాల్లో యువకునిగా అడుగుడిన కేశవరావు ఆజాతశత్రువుగా నిలిచారు. ఆయనలోని నిజాయితీ నిష్కలంక పోరాట పటిమ రావి నారాయణరెడ్డి లాంటి కమ్యూనిస్టు నేతలు కూడా ఆయన పట్ల ఎంతగానో అభిమానాన్ని ప్రదర్శించేవారు. రావి నారాయణరెడ్డి, మాజీ ప్రధాని పివి నరసింహారావు హయగ్రీవ చారి జలగం వెంగళరావు శీలం సిద్ధారెడ్డి చొక్కా రావు వంటి ప్రముఖులు కూడా కేశవరావు తో పనిచేసిన వారే. తెలంగాణ స్టేట్ కాంగ్రెస్లో అధ్యక్షునిగా ఉన్నప్పటికీ ఆయన ఏనాడు కూడా బేసీజాలకు పోకుండా సామాన్య కార్యకర్తలాగే అందరితో కలిసి పనిచేయడం ఆయన నాయకత్వం తీరుకు నిదర్శనం.1948 సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమైన సైనిక చర్య సెప్టెంబర్ 17న ముగియడంతో నైజాం సంస్థానం ఇండియన్ యూనియన్లు విలీనం అయింది.విలీనమైన తర్వాత, జరిగిన ఎన్నికల్లో కేశవరావు నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. నర్సంపేట కమ్యూనిస్టులకు బలమైన ప్రాంతం. కాంగ్రెస్లోని కొంత మంది నాయకులు కుయుక్తులతో ఆయనకు ఈ నియోజకవర్గం కేటాయించేలా పావులు కదిపారు. ఓటమికి కృంగిపోకపోయినా, సహచరుల కపట నాటకాలు ఆయన్ను బాగా దెబ్బతీశాయి. అయితే 1952లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. నిరంతర ఉద్యమాలతో, సమయానికి ఆహారం లేక పోవడం వంటి కారణాల వల్ల కేశవరావు ఆరోగ్యం క్రమంగా క్షీణించి 1953 మార్చి 29న తన 46వ ఏట కన్నుమూశారు.దశాబ్దాలుగా మధిరలో ఆయనకు దక్కని గౌరవంమధిర చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోయే పోరాటయోధుడు సర్దార్ జమలాపురం కేశవరావుకు ఈ ప్రాంతంలో కనీసం స్మరించుకునే దిశగా పాలకులు ప్రజాప్రతినిధులు వ్యవహరించని దుస్థితి. ఆధునిక నాయకులకు అందలమెక్కిస్తూ అట్టహాసాలతో కాంస్య విగ్రహాలను ప్రధాన కూడళ్లలో నిలుపుతున్న రాజకీయ నాయకులు తమ ఉనికికి ప్రతిరూపమైన ఈ ప్రాంత చారిత్రక రూపశిల్పులైన సమరయోధుల త్యాగాలకు స్ఫూర్తిగా వారి విగ్రహాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు. చరిత్ర పుటల్లో అజరామారంగా నిలిచిన మహా నేతలకు జన్మనిచ్చిన మధిర ప్రాంతం లో భావితరాలకు వారి ఘన కీర్తిని గుర్తుంచుకునేలా కనీసం ఇకనైనా వారి విగ్రహాలనే ఏర్పాటు చేసి వర్ధంతిలను జయంతులను నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన అమరవీరుల త్యాగాలతో విమోచన

**బోనకల్, ప్రభాతవార్త :**



నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన అమరవీరుల త్యాగాలతో విమోచన జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్మారక స్థోపానికి పూలమాలలు వేసి నేతలు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అన్నారు.జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు,కూలీలు,గిరిజనులు చేతిలో తుపాకీ, కొడవళ్ళు,విల్లు,బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీని ఎదిరించారని గుర్తుచేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, గోవిందాపురం ఎల్, చిరు నోముల, ఆళ్లపాడు, ముష్టికుంట్ల లక్ష్మీపురం గ్రామాలకు చెందిన రావెళ్ళ జానకిరామయ్య.తమ్మారపు గోవిందు.మల్లెల వెంకటేశ్వర్లు.చూడూరు నరసింహారావు, తమ్మరపుభద్రయ్య, ఆకిన వెంకటరనరసయ్య. గాదె మాధవరెడ్డి.వంటి యోధులు నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడారన్నారు. వారి త్యాగాలు చరిత్ర పుట లో నిలిచిపోయాయన్నారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచి పెట్టడం జరిగిందన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు.సాయుధ రైతాంగ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి శ్రీను, పారుపల్లి నరసింహ రావు, ఏనుగు రవికుమార్, కొంగర కృష్ణయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## మధిర మార్కెట్ యార్డ్‌లో సాండ్ బజార్ ప్రారంభం

**మధిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**



మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో సాండ్ మార్కెట్ను మంగళవారం టి జి ఎన్ఎండిసి అధికారి శంకర్, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం శరవేగంగా కొనసాగించే దిశగా నాణ్యమైన ఇసుకను లబ్ధిదారులకు తక్కువ ధర కందించేందుకుగాను సాండ్ బజార్లను ఏర్పాటుతో ముందుకు సాగుతోందన్నారు. మొదటి దశలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులపై ఆర్థికభారం పడకుండా చూడటం కోసం లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుకను అందించేందుకు ప్రభుత్వం ఇసుక బజార్లను ఏర్పాటు చేసిందన్నారు. వీటి ద్వారా టన్ను ఇసుకను రూ.1100లకే అందించడం జరుగుతుందని, ఇతర అవసరాలకు రూ 1300 కు ఇవ్వడం జరుగుతుందని బండారు తెలిపారు. తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొనసాగనున్న సాండ్ బజారు ద్వారా నాణ్యమైన ఇసుకను లబ్ధిదారులు గృహ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాన్య ప్రజలకు తెలంగాణ సాండ్ బజార్ సైట్ ద్వారా బుకింగ్ చేసుకొని ఇసుకను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మార్కెట్ యార్డ్ లోని సాండ్ బజార్ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాళ్ల బండిరాంబాబు, మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్, , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, నిడమానురి వంశీ, కాంగ్రెస్ నాయకులు బుచ్చి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన, తరలించిన కఠిన చర్యలు

**ఎస్సై పొదిలి వెంకన్న**

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో మైనింగ్, రెవిన్యూశాఖల అనుమతుల లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన, మట్టి రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరిం చారు.. మైనింగ్ అనుమతి లేకుండా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.సెలవు రోజుల్లో రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తే జేసీబీలు,టిప్పర్లను ట్రాక్టర్లను సీజ్ చేసి మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే మట్టి తరలిస్తున్న అక్రమార్కులపై గతంలో కేసులు నమోదు చేశామని, మళ్లీ మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఎవరైనా సరే అక్రమంగా ఇసుక,మట్టిని తరలిస్తే ఉపేక్షి ంచేది లేదని,కఠినంగా చర్యలు తప్పవని అన్నారు.

## పంచాయతీ కార్మికుడు వెంకటి కుటుంబానికి ఆర్థిక సాయం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :**

జూలూరుపాడు గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న కార్మికుడు కంచెపోగు వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత నిరుపేద కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాలోతు రాందాస్ నాయక్ మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. పేద కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ,గోలి సెల్వరాజు, మంద నరసింహారావు, మంద సురేష్, నార పోగు చిన్న నరసింహారావు,మందా రమేష్, లాజర్ పాల్గొన్నారు.



# భళా గంగపుత్ర

- భద్రాద్రి గోదావరి వద్ద కరుకు ప్రసాద్ సేవలు
- సుమారు 300 మందిని కాపాడిన సేవా భావం
- 200 మంది మృతదేహాలను వెలికి తీసిన వైనం
- తన తండ్రిల ఎవరూ మరణించకూడదనే మహాసంకల్పం
- సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- నిలువ నీడ లేక అగచాట్లు
- ఆశ చూపి అంగట్లో పోయిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు



భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని గోదావరి నది వద్ద కరుకు ప్రసాద్ సేవలు వినూత్నమైనవి. చిన్న బోటు ను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ గంగ పుత్రుడు... జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవడానికి పాల్పడిన ఎంతోమందిని క్షణాల్లో స్పందించి కాపాడాడు. మరెవరైనా గోదావరి నదిలో దూకి వారి ఆజుకి గల్లంతయితే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే పేరు కరుకు ప్రసాదే. వెంటనే తన బోటు సహాయంతో గోదావరి మొత్తం జల్లెడ పట్టి మృతదేహం ఆచూకీ కనుగొని స్వయంగా తానే తీసుకుని వచ్చి పోలీసులకు అప్పగించిన సందర్భాలెన్నో. ఈ విధంగా 300 మందికి పైగా ఆత్మహత్యయత్నం చేసిన వారిని కాపాడి, 200 మందికి పైగా మృతదేహాలను వెలికి తీసి పోలీసులకు అప్పగించడం జరిగిందంటే అతిశయోక్తి కలుగక మానదు.

అంతేకాకుండా ఫోటోగ్రాఫర్ గా కూడా అక్కడే పని చేస్తూ ఉండే కరుకు ప్రసాద్.... ఎవరైనా భక్తులు, పర్యాటకులు గోదావరి నది స్నానానికి వచ్చి రామయ్య దర్శనం హడావుడిలో వారి సెల్ ఫోన్లు, పరుసులు, బ్యాగులు వంటి వస్తువులు మరిచి వెళుతుంటారు. అటువంటివి సైతం గుర్తించిన కరుకు ప్రసాద్ ఎవరైనా తమ వస్తువులు మర్చిపోయాయని వస్తే ఆరా తీసి అప్పగించడం... లేదా పోలీస్ స్టేషన్లో అప్పగించడం లాంటివి చేస్తూ తన నిజాయితీని చాటుకుంటాడు. ఇటీవల ఒక బంగారు ఉంగరం సైతం ఒక భక్తులు మర్చిపోగా తిరిగి వారికి అప్పగించడాన్ని చూస్తే ఆయన నిజాయితీకి అద్దం పడుతుంది. భారీ వరదల సమయంలో సైతం గజఈతగాడి అవతారమెత్తి భక్తులెవరు నది వద్దకు వెళ్లకుండా నిత్యం మైకుల ద్వారా హెచ్చరిస్తూ అక్కడ తనకి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాడు. ఇటీవల గోదావరి పెరిగి.. తగ్గుతున్న క్రమంలో ఆ ప్రదేశంలో ఏ ఒక్క అవాంఛనీయ సంఘటన జరగలేదంటే దాంట్లో కరుకు ప్రసాద్ పాత్ర కీలకం.

### తన తండ్రిల ఎవరు మరణించకూడదనే మహాసంకల్పం

కరుకు ప్రసాద్ తండ్రి నరసింహారావు 2007లో గోదావరి నదిలో పడి మరణించాడు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండి వారి అమ్మకు ధైర్యం చెపుతూ తన తమ్ముడి సహాయంతో కుటుంబ పోషణ నెట్టుకొచ్చాడు. తన తండ్రిల మరెవరు మరణించకుండా... వారు పడిన బాధ ఎవరూ పడకూడదని, తన చేతనైన సహాయం చేయాలనే సంకల్పంతో ఒక పడవను కొనుక్కొని దానికి రామబాణం అనే పేరు పెట్టి గోదావరి నది వద్దనే ఒక వృత్తిని ఏర్పాటు చేసుకొని అక్కడ సేవలందిస్తున్నాడు.

### సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వం విఫలం

గోదావరి నది వద్ద ఏ అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు ఏ అధికారికైనా సహాయ చర్యల నిమిత్తం మొదట గుర్తొచ్చేది కరుకు ప్రసాద్ పేరే. తలలో నాలుకలా ప్రతి ఒక్కరి మన్ననలు పొంది సమయానికి పిలవగానే పలికే వ్యక్తికి సముచిత స్థానం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పట్టణ ప్రజలు, ప్రతిపక్ష నేతలు వాపోతున్నారు. కరుకు ప్రసాద్ కు ఇద్దరు కుమార్తెలు ఉండగా అద్దెనివాసంలో తన ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. అధిక అద్దెను సైతం భరిస్తూ తన తల్లిని,ఇరువురు కూతుర్లని పోషిస్తూ అతిబారంగా బతుకు బండిని నెట్టుకొస్తున్నాడు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా తీరా ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఇంటి నంబర్ సైతం తన అమ్మ పేరిట వచ్చింది. కానీ కొందరు కమర్షియల్ నాయకులు మధ్యలో జోక్యం చేసుకొని మా వల్లనే వచ్చిందంటూ బేరసారాలు అడగగా అంత ముడుపు ముట్ట చెప్పలేక వెనుతిరిగాడు. చేతికొచ్చిన కూడు నోటి కందని చందంగా కరుకు ప్రసాద్ కు మంజూరైన డబల్ బెడ్ రూమ్ గూడు కమర్షియల్ నాయకుల జోక్యంతో అంగట్లో అమ్ముడుపోయింది.

ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి కరుకు ప్రసాద్ వంటి సేవా తత్పురుడికి సరైన న్యాయం చేయాలని భద్రాచలం పట్టణవాసులు కోరుతున్నారు.









# సాయుధ పోరాటంలో ఆయన చరిత్ర అజరామరం

- నైజామును ఎదురొడ్డి పోరాడిన యోధుడు
- దశాబ్దాలుగా స్వప్రాంతంలోనే ..సర్దార్..కు దక్కని గౌరవం
- మధిర చరిత్ర పుటల్లోనేనా ఆ త్యాగదనులకు స్థానం?
- నేటి తరానికి నాటి యోధుల స్ఫూర్తి జ్ఞాపకాల జాడేది నిజాం



నియంతృత్వ బానిసృంకలాలకు వ్యతిరేకంగా హిందూ ముస్లింల ఐక్యతతో తెలంగాణ విముక్తి పోరాటానికి తొలి అడుగేసిన ఉద్యమ కెరటం సర్దార్ జమలాపురం కేశవరావు.. విద్యార్థి దశలోనే స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో నైజాం కు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యాడు.. తెలంగాణ విముక్తి కోసం ఒకవైపు స్వాతంత్ర సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో అజ్ఞాతంలో నిజాం కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన నాయకుడు జమలాపురం కేశవరావు... పుట్టింది జమీందారు కుటుంబంలోనైనా నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి హైదరాబాద్ స్టేట్ విముక్తి కోసం జైలు జీవితాన్ని గడిపిన వ్యక్తి శక్తి ఆయన.. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రావి నారాయణరెడ్డి, మాజీ ప్రధాని పివి నరసింహారావు హయగ్రీవ చారి జలగం వెంగళరావు శీలం సిద్ధారెడ్డి చొక్కా రావు వంటి ప్రముఖులు కూడా కేశవరావు తో పనిచేసిన వారే... కాంగ్రెస్ అంటే కత్తులు దూసే కమ్యూనిస్టులు కూడా నిష్కలంక పోరాట యోధుడిగా ఆయనను అభిమానించేవారు అంటే అతిశయోక్తి కాదేమో.. ఉద్యమాల పురిటిగడ్డ గా మధిర పేరుకు సార్ధకతను నిలిపిన ఇలాంటి మహా నాయకులకు అధికారికంగా నేడు వర్ధంతిని జయంతిని నిర్వహించే పరిస్థితి లేకపోవడం... ఆధునిక నాయకుల కు అందలమెక్కించే రీతిలో కనీసం వీరి విగ్రహాలను కూడా నియోజకవర్గంలో ఏర్పాటు చేయకపోవడం నాటి యోధులకు నేటి తరం ఇస్తున్న (అ) గౌరవం.

మధిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం లో 1908 సెప్టెంబర్ 3న వెంకట రామారావు వెంకట నరసమ్మ దంపతులకు తొలి సంతానంగా జమీందారీ కుటుంబంలో కేశవరావు జన్మించారు. ప్రాథమిక విద్యను ఎర్రుపాలెం గ్రామంలో పూర్తిచేసి ఉన్నత విద్యాభ్యాసానికి హైదరాబాద్ కు వెళ్లి నిజాం కళాశాలలో చదువుతున్న సమయంలో నిజాం నిషేధించిన వందేమాతర గీతాలాపన కు వ్యతిరేకంగా తన తోటి మిత్రులతో ఉద్యమానికి తొలి పునాది వేసిన యువకుడు కేశవరావు. 1930లో మహాత్మా గాంధీ విజయవాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించేందుకు వచ్చినప్పుడు ఆయనను కలిసి పొందిన స్ఫూర్తితోనే స్వాతంత్ర పోరాటంలో నిజం వ్యతిరేక పోరాటంలో సత్యాగ్రహం ఆయుధంగా అడుగులు వేశారు. నాటి ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాలలో పాదయాత్ర ద్వారా నిజాం నిరంకుశ విధానాలను కళ్ళారా చూసి చలించి పోయిన ఆయన ఆదివాసీలు గిరిజనులు పేద ప్రజల్లో చైతన్యాన్ని నింపేందుకు గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా యువతను ఉద్యమం వైపు నడిపించారు. స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ఆనాడు మద్రాస్ రాష్ట్రంలో ఉన్న ఆంధ్ర ప్రాంతం లో కొనసాగుతున్న స్వాతంత్ర ఉద్యమ ప్రభావంతో స్టేట్ కాంగ్రెస్ ఏర్పాటు 1938లోనే బీజం ,పడగా తొలి అధ్యక్షుడిగా ఎన్నికైన జమలాపురం కేశవరావు 1938 సెప్టెంబర్ 24న నిజాం కు వ్యతిరేకంగా మధిరలో సత్యాగ్రహ దీక్షకు చేపట్టాలని గోవిందరావు నాయక్, రావి నారాయణ రెడ్డి లతో కలిసి నిశ్చయించుకున్నారు. ఆరోజు మధ్యాహ్నానికి మధిర పట్టణం వీధులన్నీ జన సందోహంతో నిండిపోగా నిజాం పోలీసులు మోహరించడం జరిగినట్లు చరిత్ర. పోలీసులు సత్యాగ్రహాన్ని అడ్డుకోవాలని పట్టుదలతో ఉన్నతర్నణ లో ఒక్కసారిగా జనం మధ్యలో నుండి రైతు వేషం వేసుకొని వచ్చి సత్యాగ్రహ వేదికపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ధీశాలి సర్దార్ జమలాపురం కేశవరావు. ఈ చర్యతో ఆయనను అరెస్టు చేసిన నైజం పోలీసులు 18 నెలలపాటు కారాగార శిక్ష అనుభవించేలా చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తన ఆలోచన విధానాన్ని ఉద్యమ పోరాటపు స్ఫూర్తిని మార్చుకోని కేశవరావు గాంధీజీ అడుగుజాడల్లో నైజాం వ్యతిరేక పోరాటాన్ని కొనసాగిస్తూ వచ్చారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని గ్రామ గ్రామాన ప్రచారం చేసిన కేశవరావు 1947 ఆగస్టు 7న మధిరలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సత్యాగ్రహాన్ని నిర్వహించారు. నిజం వ్యతిరేక పోరాటంలో మైలురాయిగా నిలిచిన ఈ సత్యాగ్రహం తో ఆగ్రహానికి గురైన నైజం ఆయనను అరెస్టు చేసి రెండేళ్ల పాటు కారాగారంలో బంధించారు. ఈ సమయంలో ఆయన అనుచరులైన బొమ్మ కంటిసత్యనారాయణ, హయగ్రీవ చారి, వట్టికోట రామకోటయ్యలను ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. భారతావని స్వేచ్ఛ గాలులు పీల్చుతున్న క్రమంలో జమలాపురం కేశవరావు లాంటి ఎందరో మహా నాయకులు నైజం నిర్బంధంలో జైలు జీవితం గడపడం ఇక్కడ గుర్తించాల్సిన విషయం.

నిజాం స్టేట్ రాజకీయాల్లో యువకునిగా అడుగుడిన కేశవరావు ఆజాతశత్రువుగా నిలిచారు. ఆయనలోని నిజాయితీ నిష్కలంక పోరాట పటిమ రావి నారాయణరెడ్డి లాంటి కమ్యూనిస్టు నేతలు కూడా ఆయన పట్ల ఎంతగానో అభిమానాన్ని ప్రదర్శించేవారు. రావి నారాయణరెడ్డి, మాజీ ప్రధాని పివి నరసింహారావు హయగ్రీవ చారి జలగం వెంగళరావు శీలం సిద్ధారెడ్డి చొక్కా రావు వంటి ప్రముఖులు కూడా కేశవరావు తో పనిచేసిన వారే. తెలంగాణ స్టేట్ కాంగ్రెస్లో అధ్యక్షునిగా ఉన్నప్పటికీ ఆయన ఏనాడు కూడా బేసీజాలకు పోకుండా సామాన్య కార్యకర్తలాగే అందరితో కలిసి పనిచేయడం ఆయన నాయకత్వం తీరుకు నిదర్శనం. 1948 సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమైన సైనిక చర్య సెప్టెంబర్ 17న ముగియడంతో నైజాం సంస్థానం ఇండియన్ యూనియన్లు విలీనం అయింది. విలీనమైన తర్వాత, జరిగిన ఎన్నికల్లో కేశవరావు నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. నర్సంపేట కమ్యూనిస్టులకు బలమైన ప్రాంతం. కాంగ్రెస్లోని కొంత మంది నాయకులు కుయుక్తులతో ఆయనకు ఈ నియోజకవర్గం కేటాయించేలా పావులు కదిపారు. ఓటమికి కృంగిపోకపోయినా, సహచరుల కపట నాటకాలు ఆయన్ను బాగా దెబ్బతీశాయి. అయితే 1952లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. నిరంతర ఉద్యమాలతో, సమయానికి ఆహారం లేక పోవడం వంటి కారణాల వల్ల కేశవరావు ఆరోగ్యం క్రమంగా క్షీణించి 1953 మార్చి 29న తన 46వ ఏట కన్నుమూశారు.

దశాబ్దాలుగా మధిరలో ఆయనకు దక్కని గౌరవం మధిర చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోయే పోరాటయోధుడు సర్దార్ జమలాపురం కేశవరావుకు ఈ ప్రాంతంలో కనీసం స్మరించుకునే దిశగా పాలకులు ప్రజాప్రతినిధులు వ్యవహరించని దుస్థితి. ఆధునిక నాయకులకు అందలమెక్కిస్తూ అట్టహాసాలతో కాంస్య విగ్రహాలను ప్రధాన కూడళ్లలో నిలుపుతున్న రాజకీయ నాయకులు తమ ఉనికికి ప్రతిరూపమైన ఈ ప్రాంత చారిత్రక రూపశిల్పులైన సమరయోధుల త్యాగాలకు స్ఫూర్తిగా వారి విగ్రహాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు. చరిత్ర పుటల్లో అజరామారంగా నిలిచిన మహా నేతలకు జన్మనిచ్చిన మధిర ప్రాంతం లో భావితరాలకు వారి ఘన కీర్తిని గుర్తుంచుకునేలా కనీసం ఇకనైనా వారి విగ్రహాలనే ఏర్పాటు చేసి వర్ధంతిలను జయంతులను నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రకృతి విపత్తుల నిర్వహణకు పరికరాలు అందజేసిన కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:





ప్రకృతి విపత్తుల నిర్వహణకు రక్షణ సామాగ్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లకు అందజేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, విపత్తులో రక్షణకు ఉపయోగించే సామాగ్రిని తహసీల్దార్లకు అందజేస్తు, ఇట్టి సామాగ్రిని భద్రపరిచి, విపత్తు సమయంలో వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహశీల్దార్లు రాంప్రసాద్, అరుణ, శ్వేత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శర్మ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# మాస్ కాపీకి పాల్పడితే ఉపేక్షించేది లేదు

**- కెయు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రాజేందర్**

**- పరీక్ష కేంద్రాలు ఆకస్మిక తనిఖీ**

ఖమ్మం, విద్యా విభాగం ప్రభాతవార్త :



పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించాలని, మాస్ కాపీయింగ్ కు పాల్పడితే ఉపేక్షించేది లేదని.. చర్యలు తప్పవని కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కాట్ల రాజేందర్ అన్నారు మంగళవారం నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ డి ఎల్ సి దూరవిద్య డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాపీయింగ్ కు తావులేకుండా సిబ్బంది, అధ్యాపకులు సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయన వెంట అదనపు పరీక్షల నిర్వహణ అధికారి ప్రొఫెసర్ ఎస్ నరసింహచారి, కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ (సిడిసి) డీన్ ప్రొఫెసర్ పి. వరలక్ష్మి, కేయూ క్యాంపస్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి అమరవేణి, ఏ ఆర్ కోల శంకర్, పీజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, ఎకనామిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం శ్యాంబాబు ఉన్నారు.

# వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై కలెక్టర్కు ఫిర్యాదు...

**- అన్నదాతను నిలువునా ముంచిన బిపిటి 27 82 విత్తనం**

**- గ్రీవెన్స్ డేలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన రైతులు...**

సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :



ఆరుగాలం శ్రమటోడ్చి కష్టించి పండించిన పంటకు ఓవైపు గిట్టుబాటు ధర లేకరైతులుఇబ్బందులు పడుతుంటే మరోవైపు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని విత్తన కంపెనీలు, షాపుల డీలర్లు, కల్తీ విత్తనాల పేరుతో రైతును నిలువునా ముంచేస్తున్నారు. షాపుల యజమానులు కొత్తరకం వరి వంగడాలు అధిక దిగుబడులు వస్తాయని రైతులకు నమ్మ బలకి విత్తనాలు విక్రయించి సొమ్ము చేసుకుంటూ చివరికి నమ్మి విత్తనాలు నాటిన రైతులు మోసానికి గురికాక తప్పట్లేదు. సత్తుపల్లి నియోజకవర్గం ఏంసూరు మండలం, కందుకూరు, భరణి పాడు, మర్లపాడు, గ్రామాలకు చెందిన దాదాపు 1500 మంది రైతులు రెండు వేల ఎకరాల్లో వరుణ్ అగ్రిటెక్ కంపెనీ చెందిన బిపిటి 27 82 రకం వరి వంగడం విత్తనాన్ని నాటి రైతులు నిలువునా మోసపోయి కల్తీ విత్తనాలు బారిన పడ్డామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షాపుల డీలర్లు మాటలు నమ్మి తాము పై వరి వంగడం విత్తనం నాటి ఎకరానికి దాదాపు పాతికవేల రూపాయలు చొప్పున ఖర్చు చేసి వరి పంట సాగు చేసి చివరికి దిగుబడులేక 150 రోజుల్లో వచ్చే పంట కేవలం 80 రోజుల్లోనే పొట్ట దశకు వచ్చి ఈనటంతో ఇది నకిలీ కల్తీ విత్తనంగా తేలిందని రైతులు లబోదిబోమంటూ రోడ్డు పడ్డారు. ఏంసూరు మండలంలోని కందుకూరు గ్రామంలోని ధనలక్ష్మి, శ్రీలక్ష్మి ట్రేడర్స్ షాపులో, సత్తుపల్లి పార్థసారథి ట్రేడర్స్, నారాయణపురం టిఎస్ ఆగ్రోస్ షాపు, అన్నపురెడ్డిపల్లి వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ ఈ ఐదు షాపుల నుంచి బిపిటి 27 82 వరి వంగడం1100 బ్యాగులు వరివిత్తనాలను రైతులకు అధిక దిగుబడులు వస్తాయని చెప్పి అంటగట్టారని తీరా ఇవి నకిలీ కల్తీ విత్తనాలుగా తేలయని లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి తీరా ఈ కల్తీ విత్తనాల బారినబడి తీవ్రంగా నష్టపోయామని మాకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లకు బాధిత రైతులు మొరపెట్టుకున్నారు. కలెక్టర్కు ఫిర్యాదు... వరుణ్ అగ్రిటెక్ కంపెనీ ద్వారా విడుదలైన బిపిటి 27 82 వరి వంగడం కల్తీ విత్తనం ద్వారా మోసపోయామని సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు కందుకూరు, భరణిపాడు, మర్లపాడు, గ్రామాలకు చెందిన రైతులు తమకు జరిగిన నష్టాన్ని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సంబంధిత పై కంపెనీ పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వినతిపత్రంలో కలెక్టర్‌ను కోరారు.

# ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ శిక్షణను నేర్చుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



నిరుద్యోగులైన ఎబ్బీఐ ఆర్ఎస్ఈటీఐ ద్వారా గిరిజన యువతకు అందించబడుతున్న 30 రోజుల ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ శిక్షణ ప్రత్యేక శ్రద్ధతో నేర్చుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ ను ఆయన సందర్శించారు. వీడియో, ఫోటోగ్రఫీ వైటీసీలో శిక్షణ పొందుతున్న గిరిజన యువకులను అందించ బడుతున్న ఫోటోగ్రఫీ శిక్షణ గురించి, వైటిసిలోని సదుపాయాల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన యువతకు కొన్ని సూచనలు ఇస్తూ గిరిజన యువత ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలకు మాత్రమే పోటీ పడకుండా స్వయం ఉపాధి మరియు వ్యాపారాలలో చురుకుగా రాణించాలని, స్వయం ఉపాధి పట్ల ఆసక్తి ఉండి కష్టపడే గిరిజన యువతకు వివిధ ప్రభుత్వ పరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఫోటోగ్రఫీలో నేర్చుకున్న శిక్షణను వృధా చేయకుండా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మరియు పదిమందికి యువతీ యువకులకు తెలియజేసి వారు కూడా ప్రత్యేకంగా శిక్షణ తీసుకొని భవిష్యత్తును బాగు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేబిట్ రాజ్, జేడీఎం హరికృష్ణ, ఆర్ఎస్ఈటీఐ సంస్థ కోఆర్డినేటర్ వహీద్ పాషా, స్కిల్ ఫేకల్టీ కిషోర్ సింగ్ పాల్గొన్నారు.




# డిగ్రీ కళాశాల ను సందర్శించిన కె.యు కామర్స్ ప్రొఫెసర్ల బృందం

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:



ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ స్వయం ప్రతిపత్తి కళాశాలను మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయ కామర్స్ విభాగ ప్రొఫెసర్ల బృందం కళాశాల కామర్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబులను సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు. ఈబృంద సందర్శన ప్రదాన ఉద్దేశం, కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం లో పరిశోధనా కేంద్రం గా గుర్తించేందుకు ఉన్న మౌలిక సదుపాయాలు, రీసెర్చ్ సూపర్ వైజర్స్ గా అర్హత కలిగిన అధ్యాపకులు , ఆసక్తి కలిగి దరఖాస్తు చేసుకున్న వారి బోధనానుభవం, పరిశోధనా అనుభవం తదితర అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా కళాశాల గ్రంథాలయాన్ని పరిశీలించి, పుస్తకాలు, ఈ జర్నల్స్ , ఇంటర్నెట్ తదితర మౌలిక సదుపాయాలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. సందర్శించిన బృందం లో చైర్మన్ గా ప్రొఫెసర్ కట్ల రాజేందర్ .కె.యు.డీన్ ఫ్యాకల్టీ, కామర్స్, మేనేజ్మెంట్ విభాగం, సభ్యులు గా ప్రొఫెసర్ జి.హనుమంతరావు, డీన్ అకడమిక్ ఆడిట్ కె.యు., ప్రొఫెసర్ పి.అమరవేణి హెడ్, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కె.యు, ప్రొఫెసర్ పి.వరలక్ష్మిచైర్ పర్సన్ బి.ఓ.ఎస్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, ప్రొఫెసర్ ఎస్.నరసింహాచారి కామర్స్, మేనేజ్మెంట్ కె.యు, ఎక్సటర్నల్ మెంబర్ గా ప్రొఫెసర్ ఎం.యాదగిరి తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్, డా.కోలాశంకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ , అకడమిక్ బ్రాంచ్, కె.యు.సభ్యులుగా కళాశాల ను సందర్శించిన వారిలో ఉన్నారని తెలిపారు. నివేదిక ను విశ్వవిద్యాలయానికి అందజేస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి, లైబ్రరీ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.విజయకుమార్, కామర్స్ విభాగాధిపతి డా.పి.సర్వేశ్వరరావు, పీ.జి కోఆర్డినేటర్ డా.డి.శ్రీనివాస్ విభాగాల అధ్యాపకులు ఉన్నారు.

# 19వ డివిజన్లో టాకింగ్ చేయించిన కార్పొరేటర్ చామకూరి

ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:



ఖమ్మం నగరం 19 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు స్మోక్ గన్ తో డివిజన్ లో స్మోక్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, మున్సిపల్ సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేతకాని ఏఐటీయూసీ నాయకత్వంలో సింగరేణి కార్మికులు

### - ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*

చేతకాని ఏఐటీయూసీ నాయకత్వంలో సింగరేణి కార్మికుల భవిష్యత్తు పడిపోయిందని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు ఆరోపించారు. మంగళవారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ విధానాలపై విరుచుకుపడ్డారు. ఏఐటీయూసీ గౌరవఅధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు సంఘగౌరవం కోసం స్ట్రక్చర్‌మీటింగ్‌ను బహిష్కరించి కార్మిక సమస్యలను గాలికివదిలేసారన్నారు. నాయకత్వలోపంతో, గారడీమాటలతో, అబద్ధాలతో కాలం వెల్లబుచ్చుతున్న ఏఐటీయూసీ సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందన్నారు. గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో గెలిచి 18నెలలు కావస్తున్నప్పటికీ సొంతింటికల, 300గజాల స్థలం, రూ.30లక్షల రుణం హామీల్లో ఒక్కటైనా సాధించారా అని ఐఎన్‌టీయూసీ ప్రశ్నిస్తుందన్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు చేతకానితనాన్ని స్ట్రక్చర్‌మీటింగ్‌పై చూపించి యాజమాన్యం మొండివైఖరి అంటూ కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. స్ట్రక్చర్ సమావేశం కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కార్మికులకు అందిన ఒక్క అవకాశాన్ని ఏఐటీయూసీ కాలరాసిందన్నారు. గత 15రోజులుగా స్ట్రక్చర్ సమావేశంలో బ్రహ్మాండమైన అగ్రిమెంట్లు చేస్తున్నామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చిన ఏఐటీయూసీ నాయకులు చర్చల్లో పాల్గొనకుండానే ఎందుకు బహిష్కరించారని కృష్ణంరాజు ప్రశ్నించారు. చర్చ జరిగిన తర్వాత యాజమాన్యం నుంచి సానుకూల స్పందన రాకపోతే బహిష్కరించినా ఒక అర్థం ఉండేదన్నారు. ఇది కేవలం ఆకార్మిక సంఘ గౌరవఅధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అహంకారచర్యగానే భావిస్తున్నామన్నారు. సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్లయిన 35శాతం లాభాలవాటా, ఐటీ మాఫీ, మారుపేర్ల మార్పు, మెడికల్‌బోర్డు రివ్యూలతో పాటు ప్రమోషన్లు పెండింగ్‌లో ఉన్నా అనేకసమస్యలను ఎజెండాలో పెట్టి చర్చలను బహిష్కరించిన ఏఐటీయూసీ కార్మికులకు ఏంసమాధానం చెబుతుందన్నారు. ఇప్పటికైనా అహంకారం పక్కనపెట్టి కార్మిక సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి గట్టయ్యయాదవ్, అబ్దుల్‌రవూఫ్, ఫిట్‌సెక్రెటరీలు సూరపాక రాములు, ఎం.శ్రీనివాస్, రామారావు, మల్లిఖార్జున్, రామకృష్ణ, రాము, శ్యాంవర్మ, సుధాకర్, అనిల్, మల్లేష్‌యాదవ్, యాకయ్య పాల్గొన్నారు.




# ఘనంగా బార్బర్స్ డే వేడుకలు

*ఆశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్16*

వరల్డ్ బార్బర్స్ డే సందర్భంగా అశ్వాపురం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ మరియు అశ్వాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అశ్వాపురం మెయిన్ రోడ్ లోని మమతా బ్రదర్స్ ఎయిర్ సెలూన్ వద్ద నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి మండల అధ్యక్షులు మాడుగుల సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూఈ సమాజానికి నాయి బ్రాహ్మణులు అనాదిగా వివిధ రకాలుగా చేస్తున్నటువంటి సేవలకు ఈ సమాజం గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని తెలియజేశారు ఈ మధ్య కొన్ని ప్రాంతాలలో కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణ వృత్తి లోకి ప్రవేశించి కులవృత్తిపై ఆధారపడి జీవించే నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో స్పందించి మా కులవృత్తిని మా కులస్తులే చేసుకునే విధంగా పేటెంట్ హక్కు కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదనంతరం తొగ్గుడెం సమ్మక్క సారలమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించిసామూహిక వనభోజన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవెల్లి వెంకటేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల ఐలయ్య జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు అరసవెల్లి వెంకటప్పయ్య దడిగల కొండయ్య పట్టణ టౌన్ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు లింగంపల్లి నాగేశ్వరరావు మండల గౌరవ అధ్యక్షులు నంద్యాల సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి యాసాని వెంకటరమణ మరియు మండలంలోని వివిధ గ్రామాల నాయి బ్రాహ్మణులు మహిళలు పాల్గొన్నారు



# మా సమస్యలు పరిష్కరించండి.

### డైలీ వేజ్,కాంటినెంటీవ్ వర్కర్ల ఆవేదన

*పినపాక,ప్రభాత వార్త,సెప్టెంబర్ 16.*

డైలీ వేజ్,కాంటినెంటివ్ హాస్టల్ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని కార్మికులు సెప్టెంబర్ 12 నుంచి నిరసన తెలియజేస్తున్నారు.మండల పరిధిలోని ఐలాపురంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆరు నెలలుగా తమకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన ఆశ్రపాఠశాలలో,హాస్టల్స్లో పనిచేస్తున్న డైలీ పేజ్, కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం చేయకపోగా ఉన్న జీతాలలో కోతలు చేశారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకుపర్మినెంట్ / టైం స్కేల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలన్నారు.పూర్తి కాలం పని చేస్తున్న వారందరికి పూర్తి వేతనాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని కోరారు.దసరా సెలవులు పాఠశాలలకు వచ్చినప్పటికీ తమ సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు.ఐటిడిఏ పిఓ దృష్టికి,కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లామని తెలిపారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకొని వెళ్లగా తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.




# అప్క శంకర్ కు సన్మానం

*అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 16*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపాక బంజర లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అప్క శంకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అశ్వాపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బట్ట నాగేశ్వరావు మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ, విలువలు మరియు నాణ్యమైన విద్యను అందిస్తూ భావిభారత పౌరులకు తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే నని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ కటిబోయినయిన కొండయ్య ఇర్పా వెంకటేశ్వర్లు గారు,కొమరం రమేష్ గారు, కోర్స మల్లయ్య గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.






# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఏడీఎంఅండ్‌హెచ్‌వో సైదులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు



మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును జిల్లా అడిషనల్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ సైదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా అడిషనల్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌గా సైదులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే పాయంను కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీహెచ్‌సీ మెడికల్‌ఆఫీసర్ నిషాంత్‌రావు, డీవోఎంవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా చెనిగారపు వెంకటేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*

2025-26 వార్షికసంవత్సరంలో మణుగూరు ఏరియాలో జరగనున్న స్పోర్ట్స్‌కు సంబంధించి కోఆర్డినేటర్‌గా సంస్థలో ఈపీ ఫిట్టర్‌గా విధులు



నిర్వహిస్తున్న చెనిగారపు వెంకటేశ్వరరావును యాజమాన్యం నియమించినట్లు ఐఎన్‌టీయూసీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మణుగూరు ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా నియమితులైన చెనిగారపు వెంకటేశ్వరరావుకు యూనియన్ తరుపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కోఆర్డినేటర్‌గా నియమించినందుకు సింగరేణి యాజమాన్యానికి, ఈ నియామకానికి సహకరించిన ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, బ్రాంచి సెక్రెటరీలు గట్టయ్యయాదవ్, అబ్దుల్ రవూఫ్, సూరపాక రాములుతో పాటు బ్రాంచి కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### - మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*

సింగరేణి వృత్తి శిక్షణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన మంగళవారం సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఏరియాలో టైలరింగ్, మగ్గంవర్క్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణపొందిన ఐదుబ్యాచ్‌లకు చెందిన 76మంది మహిళలకు నిర్వహించిన రాతపరీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం సింగరేణి ఉద్యోగ కుటుంబాల మహిళలతో పాటు స్థానిక, పరిసర ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ కోర్సుల్లో ఉచితశిక్షణ ఇస్తుందని, ఈ శిక్షణ పూర్తిచేసినవారు ప్రత్యేకంగా యూనిట్లు ఏర్పాటుచేసుకొని ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సేవా సెక్రెటరీ షాకీరా, కోఆర్డినేటర్ మారేశ్వరరావు, హైదరాబాద్ ఖాదీ గ్రాముద్యోగ్ మహావిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విలీనోత్సవమే వీరులకు ఘనమైన నివాళి

*ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాత వార్త*

:అధికారికంగా తెలంగాణ విలీనదినోత్సవంగా జరపాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య అన్నారు. మంగళవారం ఇల్లందు మండలంలోని 21 ఏరియాలోని విట్టల్ రావు విగ్రహం వద్ద సిపిఐ జెండాను కే సారయ్య ఎగరవేసి, ఆయన మాట్లాడుతూ తెలంగాణవిలీన దినం కాకుండా ఇంకా ఏ పేరు పెట్టిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించటమే అవుతుందని, రాచరికం రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతం, కులం రంగు పువ్వొ వద్దన్నారు నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి, విముక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుగు బాటు ధిక్కార స్వరం. "బాంచన్ దొర కాల్మొక్త" అన్న వెట్టి మనిషి "దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో" అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమన్నారు . హైదరాబాద్ సంస్థాన రాజు జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు దాదాపు 90 శాతందొరలు నిజాం నవాబుకు గులాములుగా దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం , మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు హిందువులు ముస్లిములు ఉన్నారు. అదే విధంగా నిజాం రాజు అరాచకాలకు నిరుపేదలైన మధ్యతరగతి ముస్లింలు, హిందువులు లక్షలాది మంది పట్టణాలలో కూలి నాలి చేసుకుంటూ ఉండేవారు. గ్రామాలలో సెంట్ భూమి కూడా లేని వ్యవసాయ కూలీలుగా పాలేరుగా అనేక చేతువృత్తులు చేసుకుంటు పంచర్ షాపులలో



లారీలలో క్లీనర్లుగా మెకానికల్ గా భాంచంద్ దొర అంటూ బానిస బ్రతుకులు బతుకుతున్న ఆ బ్రతుకుల్ని చూసి కమ్యూనిస్టు నాయకులు కళ్ళు ఎర్ర చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పేద రైతాంగం జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముస్లింలు హిందువులు కలిసి పోరాటం కుల, మతాలకు పూలమడం త్యాగాలను చరిత్రను అవమానపర్చడమే. అవుతుందని భూమి కోసం, భుక్తి కోసం, దాస్య విముక్తి కోసం చేసిన పోరాటంలో అణగారిన ముస్లిమైనా, హిందులైన నా అన్నదమ్ములే. అణిచివేసే ఫ్యూడల్ ప్రభువును మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేసిన ఘనత కమ్యూనిస్టులదే నని హిందూవైనా, ముస్లిమైనా వారి వర్గం, వర్గస్వభావమొక్కటే.

ఇటువంటి మహోజ్వల పోరాట చరిత్రకు మతం రంగు పులమడానికి ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్ర లేని ఆర్ఎస్ఎస్ గానీ, ఈనాటి బిజెపి గానీ తమ మత ఉన్మాదంతో ఓట్ల రాజకీయాల నేపథ్యంలో ఆర్ఎస్ఎస్, దాని ప్రతినిధి అయిన బిజెపిలు నేడు మతాలు, కులాలతో సంబంధం లేకుండా అందరూ ఒక్కటై తమ భూమిని తాము కాపాడుకోవడానికి వెట్టి వెట్టి చాకిరి నుండి విముక్తి కావడానికి చేసిన మహత్తర పోరాటానికి మతం రంగు పులమడానికి ప్రయత్నిస్తున్నారు. రజాకార్ల దాడుల్లో హిందూ పురుషులను ముస్లిం మహిళలు, అలాగే ముస్లిం పురుషులను హిందూ మహిళలు తమ కొంగుచాటున దాచిపెట్టి కన్నతల్లులు బిడ్డలను కాపాడుకున్నట్లుగా కాపాడే ఘటనలుఈ సాయుధ పోరాటంలో ఉన్నాయి. అన్నదమ్ముల్లా కలిసి అన్ని మతాల వారు జరిపిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమే ఎవరైన దేశ భక్తులు ఎలా అవుతారు? ముస్లిం రాజు అయిన నిజాం నవాబు అయిన రాజ్యాన్ని పటేల్ సైన్యం ఓడిరచి విమోచన చేసినట్లుగా వాదనను చేస్తూ ఈ పోరాటాన్ని ముస్లీం రాజుకు, హిందూ ప్రజలకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడానికి బిజెపి కుట్రలు చేస్తుంది 4500 మంది కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాలతో విలీనం చేసిన తెలంగాణను ఎవరిని చెప్పినా చరిత్ర ఎవరు జరపలేరు కనుకనే ప్రభుత్వం అధికారికంగా విలీన దినోత్సవాన్ని జరపాలని అదే తెలంగాణ సాయుధ పోరాట వీరులకి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ భావిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, ఇల్లందు పట్టణ మండల కార్యదర్శి బాస శ్రీనివాస్, బొబ్బిశెట్టి సత్యనారాయణ,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్ , ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, ఉడుత అయిలయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు గుగులోతు కృష్ణ, వడ్ల శ్రీనివాస్, బొల్లి కొమరయ్య, తాండ్ర లక్ష్మీ ్మనారాయణ, ఆలయం రాఘవేంద్రరావు, బాసపాక రవి, ఉబనేశ్వర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక సమస్యల పరిష్కరించాలని బియంఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు నాయని సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం బియంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లందు జనరల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బొగ్గుగనులను సింగరేణి సంస్థ ద్వారానే ఏర్పాటు చేయాలని నైవే బొగ్గు కంపెనీలను కాపాడాలన్నారు. బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50 శాతం వరకు కంపెనీ రెగ్యులర్ ఉద్యోగుల ద్వారా బొగ్గు ఉత్పత్తి జరిగేలా చుడాలని, కార్మికులకు ఇన్కమ్ ట్యాక్స్ రియాంబర్స్ మెంట్ చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు స్వంత సొంతింటి కళ కోసం 2 గుంటల స్థలం కేటాయించాలని,



సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 40 శాతం వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ. 42,700 కోట్ల బకాయిలు తక్షణమే సింగరేణికీ చెల్లించాలని, మెడికల్ బోర్డులో కార్మికులందరి అభిప్రాయంతో ఏకిభవిస్తూ ఆన్ ఫిట్ చేయాలని తెలిపారు. కార్మికులకు అందుబాటులో వరంగల్ గ్రీన్ హైవేలో సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని, సింగరేణిలో మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సియంపిఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేయాలని, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ (హెచ్పిసి) వేతనాలు, వైద్య సౌకర్యం, క్వార్టర్స్ వసతి, సియంపిఎఫ్ ఖాతాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ లీలా కృష్ణ, కార్పొరేట్ కార్యదర్శి ఉట్ల గణేష్, కె ఓసి పిట్ కార్యదర్శి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోకండి

*పినపాక,ప్రభాత వార్త,సెప్టెంబర్ 16*

.మండల ప్రజలు రెవిన్యూకు సంబందించిన ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత రెవిన్యూ అధికారులను సంప్రదించి సమస్యలను అర్జీ రూపంలో తెలియజేయాలని తహసిల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ చదువు లేని పేదల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొంతమంది దళారులు సర్టిఫికెట్లు చేపిస్తా మంటూ మోసం చేసినట్లయితే తనకు తెలియజేయాలని అయన కోరారు.దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత



గడువులోపు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి సర్టిఫికెట్ అమోదించడం జరుగుతుంది అని తెలిపారు .అనంతరం ఆ సర్టిఫికెట్లను మీ సేవ కేంద్రాల నుంచి పొందవచ్చని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని అయన సూచించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును కలిసిన మైనార్టీ మోర్చా రాష్ట్ర నేత షేక్. షరీఫుద్దీన్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



రాష్ట్ర బిజేపి పార్టీ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును మంగళవారం హైదరాబాద్‌లో బిజేపి కార్యాలయం నందు రాష్ట్ర బిజేపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు షేక్ షరీఫుద్దీన్ కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అలాగే, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ సింగ్ ను ఆయన కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొట్లాట కేసులో నిందితురాలికి జైలుశిక్ష జరిమానా

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

చర్ల మండలం గన్నవరం కాలనీకు చెందిన పూనెం రాధాపై 2018లో చర్ల పోలీసు స్టేషన్ నందు కొట్లాట కేసు నమోదై 326/2018 సెక్షన్ (బీ) మరియు 324 ఐపీసీగా కేసు నడుస్తుంది. కాగా ఈ కేసుపై మంగళవారం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ తుది తీర్పును వెల్లడించారు. నిందితురాలు పూనెం రాధకు 6 నెలల జైలు శిక్ష, రూ.1000ల జరిమానా విదించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ వైపు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ అయ్యప్ప సహకరించారు.

## ఆటోను ఢీ కొట్టిన కారు.... వ్యక్తికి తీవ్రగాయాలు..

*. సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాత వార్త*



ఆటోలో సత్తుపల్లి వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టిన సంఘటన కాకర్లపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగింది. వివరాలు ప్రకారం సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మాడుగుల సతీష్ గత రాత్రి ఆటోలో కాకర్లపల్లి గ్రామం వెళుతుండగా ఎదురుగా సత్తుపల్లి వైపు వస్తున్న కారు ఢీకొట్టటంతో సతీష్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ). పైలెట్ రాజుల పాటి రాధాకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని 108 అంబు లెన్స్‌లోనే చికిత్స అందించారు. అనంతరం చికిత్స నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. 108 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్ ఆధ్వర్యంలో క్షణాల్లో క్షతగాత్రులను సిబ్బంది ఆదుకున్నారు.

## క్రీడలను ప్రోత్సాహిస్తున్న ప్రభుత్వం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవా*

క్రీడలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ మండల నాయకులు గుండా బ్రహ్మం వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని గౌతమి పాఠశాల నందు దసరా పండుగ సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన క్రీడా కిట్స్ ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండా బ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని చెప్పారు. విద్యార్థుల ప్రతిభ ను వెలికితీసేందుకు అవసరమైన పోటీలకు మంత్రి శ్రీనివాసరెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తో పాటు ట్రస్టు ద్వారా క్రీడలను ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ఖి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు మంత్రి కి రుణపడి ఉన్నట్లు వారు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, కొండబాల రాంబాబు, అనంతు సత్యనారాయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, బండి కరుణాకర్, వెంకటేష్, చంద్రగానీ విజయ్, గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చక్రి. శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

**దమ్మపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం క్షుద్ర పూజల కలకలం రేపింది. మండల పరిధిలోని గణేష్‌పాడు ప్రైమరీ స్కూల్‌లో



ఉదయం పాఠశాలకు సిబ్బంది వచ్చిన సమయంలో ప్రధాన ద్వారం వద్ద పసుపు, కుంకుమ, నిమ్మకాయతో ముగ్గు వేసి ఉండటాన్ని భయాందోళనలకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి ఉంటారని వరుసగా రెండవ రోజు ఈ పరిస్తితి నెలకొంది ఉపాధ్యాయ సిబ్బంది వాపోయారు. వెంటనే గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీస్‌లకు సమాచారం ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థులు భయాందోళనలకు గురయ్యే విధంగా ఈ విధంగా చేసిన వారిని పట్టుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాలను గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో శుభ్రం చేసి యదావిధిగా తరగతులను నిర్వహించారు.

## కొమరం భీమ్ విగ్రహానికి దినసరి కార్మికుల వినతి

**దమ్మపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** పలు సమస్యల సాధనకై హాస్టల్, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే దినసరి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా 5వ రోజు ఆదివాసి ఉద్యమ నేత కొమరం భీమ్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించి



తమ నిరసనను తెలియపరిచారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ దినసరి కార్మికులు కోరుతున్న డిమాండ్లలో గొంతెమ్మ కోరికలు ఏమీ లేవని అన్నారు. సంబంధిత అధికారులకు మంత్రులకు తమకు జరిగే అన్యాయంపై ఎంత మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతుందని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు కూడా తమ దినసరి కార్మికుల సమస్యలు న్యాయమైనవి అని వాటిని పరిష్కరించాలని వీడియోలు పెడుతున్న ఈ ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మురహరి రఘు, బత్తుల శ్రీను, పాపారావు, భద్రమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ టన్నుకు రూ.25వేలు ఉండేలా చూడాలి

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** పామాయిల్ గెలలు టన్ను కనీస ధర రూ.25 వేలు ఉండేలా కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రావాలే, విజ్జు కృష్ణ లకు తెలంగాణ ఆయిల్ ఫాం రైతు సంఘం అధ్యక్ష వినతిపత్రం అంద జేశారు. ఢల్లీలో మంగళవారం జరిగిన సిపిఎం అనుబంధ అఖిల భారత కిసాన్(ఏఐకేఎస్) సదస్సు కు తెలంగాణ కార్యదర్శి సాగర్, శోభన్, బొంతు రాంబాబు, తెలంగాణ ఆయిల్ ఫాం రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య లు హాజరు అయ్యారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతుల సమస్యల చర్చించడంతో పాటు, మెమోరాండం అందజేసారు. ఇందులో మద్దతు ధర రు.25 వేలు ఉండాలని, ధర నిర్ణయంలో రైతు సంఘాల కు ప్రాతినిధ్యం కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా వంధ్యత్వ( ఆఫ్‌టెక్ ) మొక్కల బాధిత రైతులకు నష్టపరిహారంగా విత్తనం కంపెనీ నుండి వసూలు చేయాలని, ఆయిల్‌ఫెడ్ ద్వారా ఆ నష్టపరిహారాన్ని రైతులకు ఇప్పించాలని,ఐఐఓపీఆర్ పరిశోధన బ్రాంచ్ ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.




## గర్భిణీ మహిళలు తప్పకుండా వ్యాయామం చేయాలి.

### వైద్యురాలు దుర్గ భవాని.

**పినపాక,ప్రభాత వార్త,సెప్టెంబర్ 16.** గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా



వ్యాయామం చేయాలని పినపాక, జనంపేట ప్రభుత్వ వైద్యురాలు దుర్గాభవాని, శృతిలు సూచించారు.పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు దుర్గ భవాని, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శృతి గర్భిణీలకు ప్రత్యేక శిభిరం నిర్వహించి సుఖ ప్రసవం అయ్యేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందుతుందని , ప్రభుత్వాసుపత్రిలో సుఖప్రసవం శాతం ఎక్కువగా ఉందని తెలిపారు.పినపాక,జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉంటారని వైద్యులు తెలిపారు.

## సింగరేణి కీర్తిని చాటాలి

### - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :** కోలిండియా స్థాయి ఆటలపోటీల్లో సింగరేణి కీర్తిని చాటాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా సింగరేణికాలరీస్ డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో పీవీకాలనీ భద్రాద్రిస్టేడియంలో నిర్వహించిన సింగరేణి క్రీడాకారుల ఏరియాలెవెల్ క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. నిరంతరసాధన విజయానికి సోపానమని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృడత్వాన్ని కలిగిస్తాయన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణిక్రీడాకారులను ఎంతగానో ప్రోత్స హిస్తుందని, మణుగూరు ఏరియా ఉద్యోగక్రీడాకారులు క్రీడల్లో ప్రతిభకనబరుస్తూ సింగరేణిస్థాయిలోనే కాకుండా కోలిండియాస్థాయిలో విజయాలు సాధించి ఏరియాకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్స నల్), డబ్ల్యూపీఎస్‌అండ్‌జీఏ చీఫ్‌కోఆర్డినేటర్ ఎస్.రమేష్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, సీఎంవోఏఐ జనరల్‌సెక్రెటరీ మదన్‌నాయక్, డీజీఎం(సివిల్) శివప్రసాద్, గౌరవకార్యదర్శి బి.నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అండ్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ డి.జాన్‌వెస్లీ, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చెనిగారపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## దినసరి కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ సంఘీభావం

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న దినసరి కార్మికుల నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన



ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న దినసరి కార్మికుల వద్దకు అంకంపాలెం, పార్కల గండి, పెద్ద గొల్లగూడెం, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల దినసరి కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు.ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను నెరవేర్చాలి అన్నారు. కార్మికుల ఆరు నెలలుగా పెండింగ్ ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు మొదలుకొని విద్యార్థులు, ప్రజలు రోడ్డెక్కారని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిలయ్యారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం తప్పదన్నారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్, ధారా యుగంధర్, రావుల శ్రీను, జలగం వాసు, సోడెం గంగరాజు, రెడ్డి మల్ల నాగయ్య, వెంపటి భరత్, మల్లేష్ , కాక శంకర్ ప్రసాద్ , మాజీ ఎంపీటీసీ కొరస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

### ప్రారంభించిన ఎస్ఇ జి మహేందర్

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపురం సబ్ స్టేషన్‌లో 2వ నూతన 5 ఎంవిఎ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ జి మహేందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పోడు భూముల లోడ్ దృష్ట్యా నారాయణపురం సబ్‌స్టేషన్‌లో 2వ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని దీని వలన విద్యుత్ అంతరాయాలు తగ్గి ఓల్టేజ్ ప్రొఫైల్ ఇంప్రూవ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నందయ్య, వెంకటేశ్వర్లు, ఎడిఇ వెంకటరత్నం, రాంబాబు, ఎఇ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో రెవిన్యూ క్లస్టర్లకు నియమించిన జీపీవోలు వీరే






కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభా తవార్త :

మండల పరిధిలోని 10 రెవెన్యూ క్లస్టర్ల కు ప్రభుత్వం నూతనంగా10 మంది జిపిఓ లను నియమిం చిందని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ మంగళవారం తెలిపారు. రెవిన్యూ గ్రామాలు, రెవిన్యూ క్లస్టర్ల వారీగా నియమించిన జిపిఓ ల వివరాలను స్థానిక కార్యాల యంలో ఆయన వెల్లడించారు. కామేపల్లి రెవెన్యూ క్లస్టర్ కు కె. అనిల్, ఊటుకూరు ఏ. విద్యాసాగర్, మద్దులపల్లి బి. లాలయ్య, ముచ్చర్ల బి.శ్రీవాణి, జాస్తిపల్లి జి.వెంకన్న, పింజర మడుగు వి.కోటేశ్వరరావు, గోవింద్రాల గిరీష, పొన్నెకల్లు షేక్ బోలేశా, కొమ్మినేపల్లి బి. కొండయ్య, లింగాల క్లస్టర్ సుజాత ను జిపివోలుగా నియమించడం జరిగిందని తెలిపారు. దీంతో వారు విధుల్లో చేరినట్లు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో , డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.విజయ రెడ్డి, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు



కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జాస్తిపల్లి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవా లను జాస్తిపల్లిలో మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన వారిలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని అన్నారు. ఖమ్మంలో 17న సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి ఎం ఏ బేబీ పర్యటన సందర్భంగా బుధవారం సాయంత్రం 5 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రాయల సత్యనారాయణ, ఉప్పతల వెంకన్న, అంజయ్య, వీరస్వామి, వెంకన్న, నరేష్, నిర్మల, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం..!



వైరా రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

వైరా మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు మంగళవారం గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి తనికెళ్ల వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అష్ణగుర్తి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని కూడా ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించామని హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్టగుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## 19న చలో గిరిజన సంక్షేమ కమిషనరేట్



కారేపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదీన ఉపాధ్యాయుల సమస్యలపై నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి ఎస్ యు టి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి భాను రాందాస్ అన్నారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూగిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయడంలో, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఇతర సమస్యల పరిష్కారంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. దీనికి నిరసనగా ఈ నెల 19వ తేదీ శుక్రవారం మాసాబ్ ట్యాంక్లోని గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం.. జరుగుతుంది. తెలిపినారు. గత 3 నెలలుగా ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించాలని, గత సరౌ నుండి అనేక ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కమీషనర్, సెక్రటరీ ఎన్నో మార్లు తెలిపారు. మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికి స్పందన లేకపోవుటచే అనివార్యంగా పోరాటం చేయవల్సి వస్తుందన్నారు అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రానిచో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ అధ్యక్షులు కె.వి కృష్ణారావు ప్రధాన కార్యదర్శి బానోత్ మంగీలాల్ మండల కమిటీ సభ్యులు బానోత్ సూర్య, ఫణికుమార్ నాగలక్షి ్మ, లీ. నాగేశ్వరరావు, రామారావు, శివకోటి, రామకృష్ణ, సోమయ్య చారి, నరేంద్ర, సుజాత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర అభివృద్ధికి ప్రీస్కూల్ దోహదం





కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

పుట్టిన ప్రతీ బిడ్డకు పోషక ఆహారం ను అందించాలని సీడీపీవో ఎన్.దయామణి కోరారు. కామేపల్లి రైతు వేదికలో అంగన్వా డీ టీచర్ల కు మూడు రోజుల పాటు నిర్వ హించే పోషణ బి పడాయి బి శిక్షణ శిబి రంను మంగళవారం ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మంచి పోషక ఆహారం చాలా అవసరం అన్నారు. బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్యా అభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే మన వంతు కృషి చాలా అవసరమని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పథ కాల గురించి ప్రతీ ఒక్కరికి వివరించాలని ఆమె సూచించారు. కేంద్రాలను లబ్ధిదారు లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవ చేతన బిడ్డ పుట్టిన దగ్గర నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అందించాల్సిన ప్రేరణ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఆదర్శ శీల మూడు నుండి ఆరు సంవత్సరాల సమగ్ర అభివృద్ధికి ప్రీస్కూల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్లు పారుపల్లి లక్షి ్మ, వేల్పుల లలితమ్మ, జి.కృష్ణకుమారి కామేపల్లి, సింగరేణి మండలాలకు చెంది న అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొ న్నారు.

## రాధమ్మ ను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పెంజరమడుగు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆత్మకమిటి డైరెక్టర్ దొమ్మాలపాటి సత్యనారాయణ సతిమణి రాధమ్మ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం పరామర్శించారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి లో బైపాస్ సర్జరి జరగటంతో ఆమెను ఆసుపత్రి లో పరామర్శించి వైద్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ మడత వెంకటగౌడ్, బయ్యారం సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.




## పల్లపు వెంకయ్య మృతి తీరని లోటు

కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



పల్లపు వెంకయ్య మృతి తీరనిలోటు అని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న అన్నారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవా యి గ్రామంలో సోమవారం నిర్వహించి వెంకయ్య దశదిన కార్యక్రమంలో వీరన్న పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకయ్య సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ డి. సీతారాములు, యు.రాము, జిల్లా యూత్ నాయకులు తాలూరు వెంకటేష్, గుంజు నరసరావు, డి.నవీన్, మాజీ కాంగ్రెస్ యూ త్ మండల అధ్యక్షులు డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు సన్మానం

కారేపల్లి సెప్టెంబర్16 ప్రభాతవార్త



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గా ఎంపికైన తెలుగు ఉపాధ్యాయులు కోవెల లక్షీ ్మనరసింహ చార్యులను మాణిక్యారం హై స్కూల్ నందు మంగళవారం పాఠశాల హెచ్ఎం కే కిషన్ ఉపాధ్యాయ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గత సంవత్సర కాలముగా పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న తెలుగు ఉపాధ్యాయుడు లక్షీ ్మనరసింహాచార్యులకు ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతే లక్ష ్యంగా అందరి ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా నిలుస్తున్న అందరి మన్ననలను చూరగొన్న వ్యక్తి అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డు పొందాలని ఆకాంక్షి స్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. ఈర్యా బి.నరసింహ పి.అప్పారావు ఎం.గురుమూర్తికే.కృష్ణ రావు ఏ.నాగేశ్వరావు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## లావుడియా తండా హెచ్ఎం ను అభినందించిన ఐటీడీఏ పీవో



కారేపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా పంచాయతీ పరిధిలో గల లావుడియా తండా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కే లోతు రాములు టిఎల్ఎం మేళాలో ప్రదర్శించిన సామర్థ్యాల అంశాలను ఐటీడీఏ పీవో కె.ఎల్ రాహుల్ పరిశీలించి అభినందించారు. ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో గిరిజన భవన్ నందు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులచే ఏర్పాటుచేసిన టిఎల్ఎం మేళాను మంగళవారం ప్రారంభమైంది. ఈ టి ఎల్ ఎం మేళలో సింగరేణి మండలానికి చెందిన లావుడియా తండా పాఠశాల సిబ్బంది ప్రదర్శించినతెలుగు ఒకటి రెండు తరగతుల సామర్థ్యాలకు అనుగుణంగా ఉద్దీపకము2..తెలుగు పుస్తకము సంబంధించిన పొందుపరచిన అంశాలను అధికారులు అభినందించారు. విద్యార్థులకు సులభమైన రీతిలో అర్థం చేసుకునేందుకు చూపుల సామర్థ్యాల ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. గుణాత్మకమైన విద్యను బోధించేందుకు సామర్థ్యాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలుపుతూ పాఠశాల హెచ్ఎం ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోడిడి మేడం మణెమ్మ ఖమ్మం డిడి శ్రీమతి విజయలక్షి ్మ ఏ సీఎం ఓ లాకావత్ రాములు వివిధ పాఠశాలల




## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి...

**- 19న జిఎం కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి**



*సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:* గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో సత్తుపల్లి జె వి ఆర్(సమంత) పిట్ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎఐటియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరస్వామి సత్తుపల్లి కార్యదర్శి సముద్రల సుధాకర్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సి యండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే సర్క్యులర్ విడుదల చెయ్యాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2024 2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించి దానిలో 35 శాతం లాభాల వాటా కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈ నెల 19 న సాయత్రం 4:00గంటలకు జిఎం ఆఫీస్ ముందు తలపెట్టిన మహాధర్నాలో సత్తుపల్లి జె వి ఆర్ నుండి కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేవీఆర్ఓసి జాయింట్ కార్యదర్శి ఆర్. భరణి జెవిఆర్ ఓసి పిట్ కార్యదర్శి నర్సింహారావు, సీనియర్ నాయకులు బి. సుధాకర్, ఏసుపాదం, విజయ్ పాల్గొన్నారు.

## పోషణ కూడా, చదువు కూడా కార్యక్రమం మీద శిక్షణ




*పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు "పోషణ కూడా చదువు కూడా "కార్యక్రమం పై మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు టేకులపల్లి లోని మోడల్ స్కూల్ నందు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో తల్లులు పిల్లల యొక్క పోషణతో పాటు పిల్లలకు చదువు కూడా చెప్పాలని ఈ కార్యక్రమంలో భాగంగానే అంగన్వాడీలోని పిల్లలకు విద్య బోధించే విధానములో అవలంబించాల్సిన వినూత్న పద్ధతులు, పిల్లలు అంగన్వాడి సెంటర్ కు రప్పించుకునేందుకు వారి పట్ల టీచర్, ఆయా ఎలా మెలగాలి అదేవిధంగా వచ్చిన పిల్లలకు పోషణతోపాటు చదువుకోవడం నేర్పి ఐదు సంవత్సరాలు నిండిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ఈ శిక్షణలో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో శిక్షణ ట్రైనర్లు, సూపర్వైజర్ లు అనురాధ, సుజాత టీచర్ లు కృష్ణ కుమారి, ఉషా రాణి, భద్రకాళి, కైలా కుమారి, అంజమ్మ, హేమలత, సత్యావతి, రాణి, స్వర్ణ, విజయ లక్ష్మి, శాంతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇయ్యండి బాబోయ్

*కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:* మిషన్ భగీరథ కార్మికులు వేతనాలు లేక ఇంటిలో పిల్లల చదువులకు ఇంటి అవసరాలకు వేతనాలు లేక ఎన్నో ఇబ్బందుల గురవుతున్నామని వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత నెల 23 వ తారీఖున వైరా రిజర్వాయర్ లోని మిషిని భగీరథ కార్మికుల ధర్నానిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో మిషన్ భగీరథ ఎస్సి ఈఈ, సెప్టెంబర్ 7వ తారీకు వరకు ఒక శాలరీ ఏసి, మిగిలిన శాలరీ సెప్టెంబర్ 15 కల్లా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేటి వరకు ఒక్క నెల జీవితం కూడా వేయలేదు దీనిపై మిషన్ భగీరథ యూనియన్ అకస్మాత్తుగా ధర్నాకు దిగే అవకాశం ఉందని ఈరోజు నుండి నీటి పంపులను కానీ జాయింట్ లీకులు కానీ నిలిపివేయుటకు సిద్ధంగా ఉన్నామని మీడియాకు తెలిపారు.



## ఐకెపి వివో ఎల నూతన కమిటీ ఎన్నిక

*కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:* కల్లూరు లోని ఇందిరా క్రాంతి పదం వివోఏ ల సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) ఎన్నిక మంగళవారం జరిగింది. వేము నాగమణి (అధ్యక్షులు), కోనూరు నీల వేణి ( కార్యదర్శి), ధోనిమల్లిక (ఉపాధ్యక్షులు), వెంకట్రావమ్మ (కోశాధికారి), కమిటీ నిర్వహణ అధికారి మాధవి, గౌరవ అధ్యక్షులుగా వేము రాంబాబు, గౌరవ సలహాదారుగా దామాల దయాకర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పదివేల గౌరవ వేతనాన్ని అమలు పరచాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హతను బట్టి పదోన్నతి కల్పించాలని తదితర డిమాండ్లతో దశలవారి ఆందోళన చేస్తామని తెలిపారు.



## మాడిశెట్టి సీతమ్మకి శ్రద్ధాంజలి ఘటించిన మట్టా

*కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:* కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన మాడిశెట్టి శ్రీనివాసరావు మాతృమూర్తి మాడిశెట్టి సీతమ్మ మరణించగా మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి పార్థివదేహానికి నివాళుర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యం బాబు, తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, పెద్ద బోయిన శ్రీనివాసరావు, గ్రామ నాయకులు పెద్ద బోయిన నరసింహారావు, కిష్టంశెట్టి కొండలు, బందెల రాధాకృష్ణ, జక్కు కృష్ణయ్య, రంగు లక్ష్మణరావు, నోట్ కృష్ణారెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ముత్తగూడెం గ్రామంలో జన సురక్ష ప్రచార శిబిరం, ఆర్థిక అక్షరాస్యత క్యాంప్

**పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** ఎస్బిఐ వి ఎం బంజర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్బిఐ డిఎఫ్ఎస్ సూచనల మేరకు మండల పరిధిలోని ముత్తగూడెం (చింతగూడెం) గ్రామంలో నేడు జన సురక్ష ప్రచార శిబిరం, ఆర్థిక అక్షరాస్యత క్యాంపు నిర్వహించనున్నట్లు శాఖ తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు ఆర్థిక భద్రతపై అవగాహన కల్పిస్తారని, ఈ శిబిరంలో పిఎం జెడివై ఖాతాలకు ఉచిత కేవైసీ రీ వెరిఫికేషన్, నామినేషన్, నమోదు సౌకర్యం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన వివరాలు, నిష్క్రియ ఖాతాల యాక్టివేషన్, సైబర్ నేరాలు డిజిటల్ భద్రత పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు, యువత, బ్యాంక్ కస్టమర్లు అందరూ హాజరై ప్రయోజనం పొందాలని వారు ఆహ్వానించారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

*కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:* ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్టు మిత్రులు మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వార్తా సేకరణలకు వెళ్లిన జర్నలిస్టులపై అక్రమ కేసులను బనాయించడం సక్రమం కాదని అక్రమ కేసులను ఎత్తివేయాలని అక్రమ కేసులను పెట్టడం బాధాకరమని ప్రజా సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల బాధ్యత అని ప్రధాన రహదారిపై ర్యాలీతో వెళ్లి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం మీడియా మిత్రులు పాల్గొన్నారు.



## మూడు చక్రాల సైకిల్ వితరణ

*పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు తన వంతుగా సహాయం చేస్తున్నట్లు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రంలో భవన్నపాలెం గ్రామానికి చెందిన కుంచం వెంకట కృష్ణ 5 నెలల క్రితం మధిర రైల్వే స్టేషన్ లో ట్రైన్ ఎక్కుతూ కిందపడి తీవ్రగాయాలు అవ్వగా ఒక కాలును పూర్తిగా తొలగించారు. నడవలేని స్థితిలో ఉన్న తనకి జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ నుండి 12 వేల రూపాయల విలువైన ట్రై సైకిల్ ను అన్నపూర్ణ మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1998 సంవత్సర కాలంలో తాను స్కూల్ కి వెళ్లలేక నడవలేని స్థితిలో ఇంట్లో ఉన్న సమయంలో అప్పటి పెనుబల్లి ఎంపిడిఓ గా ఉన్న విద్యా చందన స్కూల్ కి వెళ్లాలి అనే నా కోరికను గుర్తించి ట్రై సైకిల్ ను ఇప్పించారని ఆమె ఇచ్చిన ట్రై సైకిల్ పై వెళ్లి డిగ్రీ వరకు పూర్తి చేసి ఉద్యోగం సంపాదించి నాలాగా ఇబ్బంది పడుతున్న పేద దివ్యాంగులకు 10 మందికి ట్రై సైకిల్స్, 12 మందికి వీల్ చైర్స్ అందించినట్లు తెలిపారు. ట్రై సైకిల్ అందచేసిన కార్యక్రమంలో చెలికాని నీలాద్రి బాబు, చెక్కిలాల రమేష్, సూరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో పోడు భూములు సాధించుకుందాం...

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి**

*సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :* దున్నేవాడికే భూమి కావాలని నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటం ఫలితంగా భారతదేశంలో లక్షలాది ఎకరాల భూములు పేదలకు దక్కేయని అదే పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పేదలకు భూములు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని అట్టి పోరాట స్ఫూర్తితో పోడు భూములుకు పట్టాలు వచ్చేవరకు పోరాటం కొనసాగిద్దామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చెరుకుపల్లి లో గడ్డం కృష్ణయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ చెరుకుపల్లి తుమ్మల నగర్ లో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాట ఫలితంగా పేదలకు ఇళ్ల స్థలాలు దక్కయని వాటి స్థలాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారులు గిరిజన ప్రజల పట్ల మంచి మనసుతో ఆలోచించాలని వారి ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని లేదంటే ఆందోళన తప్పదు అని హెచ్చరించారు. అదేవిధంగా గత 35, 40, సంవత్సరాల నుంచి సాగులో ఉన్న భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు దక్కకుండా ప్రయత్నం చేసిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూములను పేదలకు పంచి పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గిరిజనలు ఐక్యంగా ఉండి పార్టీ భూములు సాధించుకునే వరకు గమనిస్తూ పార్టీ నాయకత్వాన బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరావు మహిళా సమైక్య రాష్ట్ర నాయకులు పోటు కళావతి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ పాలకుర్తి వీరయ్య గడ్డం కృష్ణయ్య తాటి రాజులు తాటి కుమారి ధారా రాజులు తాటి రాజమ్మ సులోచన రాజమ్మ సీతారాములు తాటి ప్రసాదు తాటి పవన్ కుమార్ శంకర్ రాంబాబు నరేష్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గడ్డ కమ్యూనిస్టుల అడ్డ

## చరిత్రను వక్రీకరిస్తే మారేది కాదు తప్పుడు ప్రచారం చేస్తే తిప్పి కొడతాం

### సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావువెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త;*

తెలంగాణ గడ్డ కమ్యూనిస్టుల అడ్డఅని, చరిత్రను వక్రీకరిస్తే మారేది కాదని, తప్పుడు ప్రచారం చేస్తే తిప్పి కొడతామని సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు!! వెల్లడించారు.మంగళవారం నేలకొండపల్లిలోని రావెళ్ళ సత్యనారాయణ భవన్ నందు మండల సిపియం జనరల్ బాడీ సమావేశం పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో నైజాం దొరల దోపిడీకి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగువేల మంది ప్రాణాల త్యాగంతో పది లక్షల ఎకరాల భూమి పంచిన మహోద్యమ చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి తప్పుడు ప్రచారం చేస్తే మారేది కాదని ఆయన అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న తరం మొత్తం మారిపోయిందని నేటి కొత్త తరానికి తాము ఏమి చెప్పినా చెల్లుబాటు అవుతుందనే అహంకారంతో సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలందరినీ చైతన్యవంతం చేసి ఐక్యంగా తిప్పి కొడతామని ఆయన చెప్పారు. దొరల దోపిడీకి వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా చిత్రీకరిస్తే జనం ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. నిత్యం కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే బిజెపికి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని వారసత్వంగా కొనసాగించే హక్కు, అధికారం కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. ప్రతి ఏటా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల పేరుతో నాటి తెలంగాణ స్ఫూర్తిని రగిలించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ ఈనెల 17న ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తదితరులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అభ్యుదయవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభను పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, డివిజన్ కార్యదర్శి బండి రమేష్, జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు,!! మండల సిపియం కార్యదర్శి కే.వి. రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, రాసాల కనకయ్య, మందడపు మురళీకృష్ణ, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, ఎరదేశి నరసింహారావు, దుగ్గి నరసింహారావు, బొడ్డు మధు, రాసాల నవీన్, కూరపాటి ప్రసాద్, పోతనపోయిన పెరుమాళ్ళు, కె.వి చారి, పెదపాక మల్లేశ్వరరావు, సామల మల్లికార్జునరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పోనుకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్యాన్ని నివారిద్దాం ఓజోన్ పొరను పరిరక్షిద్దాం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

వివిధ రకాల కాలుష్యాలను తగ్గించి పర్యావరణాన్ని తద్వారా ఓజోన్ పొరను పరిరక్షి ంచుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవ కార్యమాన్ని రసాయన శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవం యొక్క థీమ్ "సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్ వరకు" గా నిర్ధారించారన్నారు. ఓజోన్ పొర పరిరక్షణకు సంబంధించిన పర్యావరణ సమస్యలను గుర్తించడంలో సైన్స్ పాత్రను, ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రపంచవ్యాప్తంగా తీసుకుంటున్న చర్యలను ఈ థీమ్ తెలియజేస్తుందని,ఇది ఓజోన్ పొర క్షీ ణతపై శాస్త్రవేత్తలు అందించిన సమాచారమన్నారు. ఈ థీమ్ శాస్త్రవేత్తల హెచ్చరికలు, ఈ సమస్యపై అవగాహన కల్పించడంలో శాస్త్రీయ జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుందని తెలిపారు.శాస్త్రీయ ఫలితాల ఆధారంగా ఈ థీమ్ ద్వారా, శాస్త్రీయ ఆవిష్కరణలు ఎలా ప్రపంచవ్యాప్త చర్యలకు దారితీస్తాయో, ఓజోన్ పొర పరిరక్షణకు సైన్స్ మరియు ప్రపంచవ్యాప్త సహకారం ఎంత కీలకమో తెలియజేస్తుందన్నారు. అనంతరం జయోస్తు జనయిత్రి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బీఎస్సీ ఎంపీసీఎస్ విద్యార్థిని షేక్ రిజ్వానాకు ప్రతీ నెల ఇచ్చే ఒకవేయి రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతిని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్ అందజేశారు. అదే విధంగా రిజ్వానా రాసిన పద్యాలను అచ్చు వేయించి పుస్తక రూపంలోకి తీసుకొస్తానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఆరోగ్య విస్తరణాధికారి చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వీరన్న, నేలకొండపల్లి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వర రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, రసాయన శాస్త్ర అధ్యాపకులు రామకృష్ణ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన డీఐఈవో రవిబాబు

### విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాం అందజేత

### కళాశాల రికార్డులను తనిఖీ

### అధ్యాపకులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచనలు

*కూసుమంచి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :*

విద్యార్థులను ఉన్నతంగా రాణించేవిధంగా అధ్యాపకులు తీర్చిదిద్దాలని జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి (డీఐఈవో) కే రవిబాబు కూసుమంచి జూనియర్ కళాశాలను మంగళవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బీ వీరభద్రరావుకు పలు సూచనలు అందించారు. విద్యార్థుల హాజరు శాతం గురించి ఆరా తీశారు. కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాలకు సంబంధించిన యూనిఫాం అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కృషి చేయాలని, భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. అప్పుడు సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థులంతా కష్టపడి నూటికి నూరుశాతం రిజల్ట్ దిశగా అడుగులు వేయాలన్నారు, ఉపాధ్యాయులు ఆవిధంగా సిద్ధంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.






## ఇంటూరి భద్రమ్మ మృతిపట్ల నాయకుల నివాళి

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, కూరాకుల నాగభూషణం

*కూసుమంచి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :*



డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తల్లి ఇంటూరి భద్రమ్మ సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించగా బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణంలు మంగళవారం గోపాలరావుపేట గ్రామంలో శేఖర్ ఇంటికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భద్రమ్మ మరణం కుటుంబానికి తీరని లోటన్నారు. శేఖర్ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా తమ ప్రగాఢ సంతాపం తెలిపి, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు, కూసుమంచి మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



ఈనెల 17వ తేదీన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలం లో పర్యటించనున్నారని కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు నాయకులు రావెళ్ళ కృష్ణారావు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. మండలం లోని మోటాపురం లో సాయంత్రం 4.15 నిమిషాలకు అంతర్గత రహదారుల నిర్మాణం కు శంఖుస్థాపన చేయనున్నారు. 4.45. నిమిషాలకు రాజేశ్వరపురం అంతర్గత సీసీ రోడ్లు, 5.15 కు కొత్తకొత్తూరు లో సీసీ రోడ్ల కు శంకుస్థాపన, కల్యాణి లక్షి ్మ చెక్కులను పంపిణీ చేయున్నారని ఆయన చెప్పారు. భైరవునిపల్లి క్రాస్ రోడ్డు నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అనంతరం నేలకొండపల్లి లో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ పర్యటన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గానుగ సామర్థ్యానికి మించి ఉత్పత్తులు

**అపసోపాలు పడుతున్న పామాయిల్ ఫ్యాక్టరీలు**

**అన్‌లోడింగ్ సమస్యలతో అతలాకుతలం**

**కొందరికే ప్రాధాన్యత నిస్తున్నారనే ఆరోపణలు**

**అలాంటిదేమీ లేదన్న మేనేజర్**

**ఆధారాలు చూపిస్తున్న బాధిత ట్రాన్స్‌పోర్టర్**

**లేబర్ కాంట్రాక్ట్ నిర్వహణపై ఫిర్యాదులు**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో అన్‌లోడింగ్ సమస్య తీవ్రతరమైంది. ఎప్పుడూ వార్తల్లోకి రావడానికి ఇష్టపడని సత్తుపల్లికి చెందిన ఓ సీనియర్ కలెక్షన్ సెంటర్ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ఈ ఉదంతంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. గడచిన పాతికేళ్ళకుపైగా తాను ఫ్యాక్టరీలకు ముడిసరుకుని రవాణా చేస్తున్నానని, యూనిట్లు కష్టాల్లో ఉన్న పరిస్థితుల్లోనూ ప్రాసెస్ ఎప్పుడూ ఆగిపోకుండా తనవంతు శ్రమ అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. అలాంటిది తన ట్రక్కులు లైన్లో ఉంచి, గంటల తరబడి..ఆమాటకొస్తే తెల్లార్లూ వెయిట్ చేయించి, తనకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా తనకళ్ళముందే పాల్వంచ వారికి ఇక్కడ పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. నిజానికి ఈ సరుకు అప్పారావుపేటకు పోవాల్సిందని, కానీ అశ్వారావుపేటకు తీసుకువస్తే టన్నుకు అదనంగా రూ.100 చెల్లించాలని, మరి ఇది సంస్థకు నష్టం కాదా అని ఆ సీనియర్ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్ నిలదీస్తున్నారు. దీనికి సంబంధించి 07.09.2025 తేదీన కేవలం ఒక్కరోజే ఐదు ట్రక్‌షీట్లు కొట్టారని, ఇదెలా సాధ్యమో చెప్పాలన్నారు. అదే విధంగా 08.09.2025న రెండు, 09.09.2025న రెండు, 10.09.2025 తేదీన రెండు సార్లు వీరి అన్‌లోడింగ్స్ గ్రీన్‌లైన్లో అన్‌లోడింగ్ అయ్యాయని వివరాలందించారు. కాదని అంటే నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని, హార్వెస్ట్ హాలిడే రోజు కూడా వీరి వాహనం ఫ్యాక్టరీలోపలికి ఎందుకు అనుమతించారో చెప్పాలన్నారు. అంతేకాదు ఈ ట్రక్‌షీట్ల జారీమీద తక్షణ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాత్రి సమయాల్లో లేబర్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం పరాకాష్ఠకు చేరుకున్నదని, కనీస సమాధానం చెప్పే దిక్కులేదని, ఉన్న ఒకరిద్దరూ నిద్రపోతారని, మేనేజ్‌మెంట్ వారు ఫోన్‌కూడా తీయని దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అశ్వారావుపేట యూనిట్లో మాన్యువల్‌గా ముడి పామాయిల్ దింపాల్సి ఉంటుందని, కానీ ఇక్కడ శ్రామికులు అవసరమైనంతమంది ఉండరని, అందువల్ల రోజుల తరబడి అన్‌లోడింగ్ అవస్థలతో అతలాకుతలమవుతున్నామని, లోడ్‌తో నిండిఉన్న ట్రక్కుల్లోని ఫ్రూట్ కిందకి పడేందుకు వీలుగా వాహనాలని బలంగా గుద్దితే తప్ప పనిజరగదని, దీనివల్ల ఖరీదైన బళ్ళు నాశనమౌతున్నాయని నొచ్చుకున్నారు. తామూ రైతులకోమే పనిచేస్తున్నామని, ఫ్యాక్టరీ వద్ద తమ పరిస్థితి ఇంత ఘోరంగా ఉంటే, అసలు సత్తుపల్లి పాయింట్‌లో అదే రైతుల్నించి వారి ఉత్పత్తుల్ని తానెలా స్వీకరించగలనని తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. కలెక్షన్ సెంటర్లో ముడి పామాయల్ తీసుకోకపోతే రైతులు ఆందోళన చేస్తున్నారని, తీసుకుంటే అన్‌లోడింగ్ లేక సరుకు కుళ్ళిపోతున్నదని, అన్నివైపులా తమకే నష్టం వాటిల్లుతున్నదన్నారు. దీంతో విసుగుచెందిన కొందరు రైతులేమో రోడ్డుమీద పారబోసి వెళ్ళిపోతామని ఆందోళన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కొంతమందితో ఈ విధంగా పగలూ రాత్రీ వెట్టిచాకిరీ చేయిచడం చట్టానికి విరుద్ధమని, అసలిక్కడ చాలినంతమంది శ్రామికులు లేరని, ఈసమస్యను చక్కదిద్దుకోవాల్సిన బాధ్యత ఫెడరేషన్‌దా కాదా తేల్చాలని, తాను దీనిపై సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేయబోతున్నామన్నారు.

### అన్‌లోడింగ్‌లో పక్షపాతం అవాస్తవం : మేనేజర్ నాగబాబు

ఈ ఆరోపణలను స్థానిక యూనిట్ మేనేజర్ తీవ్రంగా ఖండించారు. తమవద్ద ఎవ్వరూ ఎప్పుడూ పక్షపాత ధోరణితో వ్యవహరించలేదని, సీరియల్ ప్రాధాన్యతతో తప్ప, పాల్వంచ వారికో మరెవరికో పెద్దపీట వేయలేదని అన్నారు. తాను ఫోన్‌కి అటెండ్ కావట్లేదనే వారెవరో నావద్దకు తీసుకువస్తే సరయిన సమాధానం చెబుతానన్నారు. ఇక్కడున్న మౌలిక సదుపాయాల పరిమితులకు మించి తాను పనిచేస్తున్నానని, ఇంతవరకూ అన్‌లోడింగ్ విషయంలో ఏ రైతునుంచీ తనకు ఫిర్యాదు రాలేదని, అంతా సజావుగానే సాగుతున్నదన్నారు. కాకపోతే అన్‌లోడింగ్ విషయంలో కొంత అవస్థఉన్నదని మాత్రం ఆయన అంగీకరించారు.

### సామర్థ్యాన్ని పెంచనందుకే ఇబ్బందులు

పూర్వపు ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మొన్ననే ప్రభాతవార్తతో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తాను దిగిపోయేందుకు కొన్ని నెలల ముందర అశ్వారావుపేట ఫ్యాక్టరీలో 30నుంచి60 టన్నుల సామర్థ్యానికి పెంచేందుకు అన్ని ఏర్పాట్లూ చేసినా ఎందుకు సాధ్యపడలేదో తెలియలేదని గుర్తు చేశారు. నిజమే మరి.,తోటల విస్తీర్ణం గణనీయంగా పెరుగుతున్నప్పుడు తదనుగుణ ప్రాసెసింగ్ నీ యాజమాన్యం దృష్టిలో పెట్టుకోవాల్సింది. పైగా పాత యూనిట్. పులిమీద పుట్రలా అధిక వర్షపాతం కారణంగా విపరీతమైన గెలలు వచ్చి నెత్తిన పడుతున్నాయి. యంత్రీకరణ లేని దానివల్లనే ఇలాంటి తిప్పలు తప్పడంలేదు. త్వరలో ఈమేరకు అశ్వారావుపేట సామర్థ్యాన్ని పెంచేందుకు టెండర్లు పిలవబోతున్నారని అత్యంత విశ్వసనీయ సమాచారం. 2017 కల్లా విస్తరణ అందుబాటులోకి వస్తుందట.

# ఆశయం ఘనం.. అమలు అంతంతమాత్రం..



పాపకొల్లు ఉన్నత పాఠశాలలో కనిపించని మెరుగైన సౌకర్యం..

**ఎస్ఎస్ఏ నిధులతో నిర్మించిన అదనపు గదులు నిరుపయోగం..**

**పగిలిన పైప్ లైన్లు, నీటి వసతిలేక టాయిలెట్లు అధ్వాన్నం..**

**చర్యలు తీసుకుంటున్నాం.... హెచ్ఎం మీరాసాహెబ్**




**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :**

దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలనే ఉన్నత ఆశయంతో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా, పీఎం శ్రీ యోజన పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పాఠశాలలను అభివృద్ధి చేసి అప్‌గ్రేడ్ చేసేందుకు ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీలు, క్రీడా సౌకర్యాలు సహా ఆధునిక మోలిక సదుపాయాలను కల్పించేందుకు ఘనమైన లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ఇందులో భాగంగానే తొలి విడతలోనే 2023 24 లో మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ ప్రత్యేక పథకానికి ఎంపికయింది. పీఎం శ్రీ పథకం ఆశయం ఎంతో ఘనంగా ఉన్నా గానీ ఇక్కడ అమలులో మాత్రం అంతంతమాత్రంగానే ముందుకు సాగుతుందని చెప్పవచ్చు. పీఎం శ్రీ పథకం లక్ష్యం మేరకు సదుపాయాలు పూర్తిస్థాయిలో సమకూరి ఉంటే పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యా ప్రమాణాల్లో మరింత పురోగతి సాధించేందుకు ఆస్కారం ఏర్పడేది. పూర్తి గ్రామీణ ప్రాంతంలో పాపకొల్లు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప రికార్డులను సొంతం చేసుకున్న పాఠశాల అది. పాపకొల్లుతోపాటు రాజారావుపేట, హరిజనవాడ, అన్నారుపాడు, జడలచింత, గుండ్లరేవు, వెనకతండా, భీమ్లా తండా, పుట్టకోట గుండ్లరేవు తదితర గ్రామాలకు చెందిన పిల్లలు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇక్కడ విద్యను అభ్యసిస్తుంటారు. గతంలో ఇదే ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులకు పైగా విద్యనభ్యసించేవారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా విద్యాలయాల్లో ప్రవేశాల ప్రభావం ఈ పాఠశాలపై చూపడంతో ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తుంది. ప్రస్తుతం పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది బాలురు 107 మంది, బాలికల 130 మంది మొత్తం 237 మంది చదువుతున్నారు. సబ్జెక్టుల వారీగా బోధన కోసం 21 మంది ఉపాధ్యాయులు అవసరం ఉండగా 20 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. విద్యా బోధన విషయంలో పాఠశాలలో మెరుగైన వాతావరణం కనిపిస్తున్నా కానీ, పీఎం శ్రీ పథకం ఆశయం మాత్రం అంతంతమాత్రంగా సాగుతోంది. అంతకుముందు సర్వశిక్ష అభియాన్ నిధులతో లక్షలు ఖర్చు చేసి నిర్మించిన అదనపు తరగతి గదులు అధ్వాన్నంగా మారాయి. ఈ గదుల్లో విద్యార్థులు కూర్చునే బల్లలు, కిటికీలు, విద్యుత్ పరికరాలు ధ్వంసమై దర్శనమిస్తున్నాయి. చివరకు సౌకర్యవంతంగా నిర్మించిన తరగతిగదులు నిరుపయోగంగా మారి కంపు కొడుతున్నాయి. విద్యార్థులకు నీటి సౌకర్యం కూడా అందుబాటులో లేదు. నీటి సరఫరా పైపులైన్లు పగిలిపోవడంతో టాయిలెట్లు కూడా వినియోగంలో లేవు. దీంతో విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఆవరణ విశాలంగా ఉన్నా కానీ, క్రీడా ప్రాంగణం మాత్రం పిల్లలు ఆడుకునేందుకు అనుకూలంగా లేదు. చివరకు మధ్యాహ్న భోజనం వంట తయారీ ఆరుబయట కట్టెల పొయ్యి మీద మహిళలు చేస్తుండటం గమనార్హం. పీఎం శ్రీ పథకానికి పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక జరిగి రెండేళ్లు గడిచినా పథకం అమలులో పురోగతి కనిపించడం లేదనే ఆరోపణలు తలెత్తుతున్నాయి. సంబంధిత జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాపకొల్లు ఉన్నత పాఠశాలను సందర్శించి, పీఎం శ్రీ పథకంపై సమీక్షించడంతోపాటు లక్ష్యసాధనకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.!!! మెరుగైన విద్యతోపాటు, సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నా... .. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరాసాహెబ్ ఉన్నత పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు, సౌకర్యాల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నానని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరాసాహెబ్ అన్నారు. పైపులైన్లు పగిలిపోవడం వల్ల నీటి సమస్య ఏర్పడిందన్నారు. కొన్ని తరగతి గదులు వాడకంలో లేకపోవడం వలన ఫర్నిచర్, విద్యుత్ పరికరాలు పాడైపోయాయని అన్నారు. విద్యార్థుల టాయిలెట్స్, పైప్ లైన్ల మరమ్మత్తుల కోసం తక్షణ చర్యలు తీసుకోనున్నట్లు హెచ్ఎం తెలిపారు.

# నేటి నుంచి ఆరోగ్య శ్రీ సేవలు బంద్

**జిల్లాకు విడుదల కావలసిన రూ.50 కోట్ల బకాయిలు**

**బకాయిలు విడుదల చేయాలని నెట్వర్క్ ఆసుపత్రుల డిమాండ్**

**ఎమర్జెన్సీ సేవలపై తీవ్ర ప్రభావం**

**ఖమ్మం సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

ఆరోగ్యశ్రీ సేవలు నేటి నుంచి మూతపడను న్నాయి. ఖమ్మం జిల్లాకు దాదాపు 50 కోట్ల రూపాయల మేరా ప్రభుత్వం నుంచి బకాయిలు రావాల్సి ఉంది.తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సెప్టెంబర్ 16, 2025 అర్ధరాత్రి నుంచి తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిలిపివేయనున్నారు. ప్రభుత్వం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రూ.1,400 కోట్ల బకాయిలు ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు.నెట్వర్క్ ఆసుపత్రుల అధ్యక్షులు డాక్టర్ వద్దిరాజు రాకేష్ ఇచ్చిన ప్రకటన మేరకు ఆరోగ్య శాఖ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ అనివార్య నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఈ సేవలు ఆరోగ్యశ్రీ పథకం కింద మాత్రమే కాకుండా, ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్), పాత్రికేయుల ఆరోగ్య పథకం (జే హెచ్ ఎస్) కింద కూడా ప్రభావితమవుతాయి.గత ఏడాది నుంచి సుమారు రూ.1,400 కోట్ల బిల్లులు చెల్లించకపోవడంతో ఆసుపత్రులు సిబ్బంది జీతాలు, మందుల కొనుగోలు, నిర్వహణ ఖర్చుల కు ఇబ్బందులు పడుతున్నాయి. అంతేకాకుండా.. వైద్య సేవల ధరలు పాతవిగా ఉన్నందున, వాటిని పెంచాలని ఆసుపత్రులు డిమాండ్ చేస్తున్నాయి. ప్యాకేజీల రేట్లు పెంచకపోవడంతో ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నాయి. ఇవి కాకుండా.. మరిన్ని ఇతర సమస్యలు కూడా ఉన్నాయని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఎం ఓ యు పునరుద్ధరణ, చెల్లింపులలో జాప్యం, రెడ్రెసల్ మెకానిజం లేకపోవడం, ఏకపక్ష సర్క్యులర్లు వంటి అనేక అంశాలపై పరిష్కారం లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ తీసుకున్న నిర్ణయం మేరకు మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయి. ఎమర్జెన్సీ కేసులను సైతం ఇతర ఆసుపత్రులకు పంపించమన్నారు. దీంతో సామాన్య మధ్య తరగతి వర్గాలకే కాకుండా ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే పేషెంట్లు తీవ్ర ఆందోళనకు గురికావలసిన అంశం గా చెప్పుకోవచ్చు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా ఆరోగ్యశ్రీ సేవల నిలుపుదలపై ఎటువంటి సమాలోచన చెయ్యకపోవడం జిల్లాలో ఉన్న రోగులకు తీవ్ర ఆందోళన కల్పించే అంశం గా చెప్పుకోవచ్చు. ప్రభుత్వంతో జగతే చర్చలు సఫలం అయితే తప్ప ఆరోగ్య సేవలు తిరిగి మరల పట్టాలెక్కే అవకాశాలు ఏం మేరకు ఉన్నాయో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పైనే ఆధారపడి ఉంటుంది. 11 నెలలకు రావాల్సిన బకాయిలు కేవలం ఒక నెల రోజులకు మాత్రమే బకాయిలు ప్రభుత్వం చెల్లించి చేతులు దులుపుకుంది. దీంతో చేసేది లేక ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ బంద్ కు పిలుపునిచ్చారు.

## శ్రీనగర్ పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతాం

- తుదిదశకు చేరుకున్న అంతర్గత రోడ్ల నిర్మాణం
- రూ. 50లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపడుతున్నాం
- రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.62.5లక్షల నిధులు మంజూరు
- శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త):

ప్రజావసరాల అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తిచేసి శ్రీనగర్ గ్రామపంచాయతీని సుందరంగా తీర్చిదిద్దితామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో రూ.14.5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పూర్తయిన రోడ్లు, డ్రైన్లను కూనంనేని ప్రారంభించారు, అనంతరం రూ.48లక్షల ఎస్పిపి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి, రూ.50లక్షలతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి



మంగళవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు, ప్రధాన రహదారుల నిర్మాణాలు పూర్తి చేశామని, పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. శ్రీనగర్ గ్రామపంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అంతర్గత రోడ్ల సమస్యను ముందస్తుగానే గుర్తించి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణం విషయంలో గతంలో నిర్లక్ష్యం జరిగిందని, పండుగవేళ మహిళల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ఘాట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దీటి లక్ష్మీపతి, లగడపాటి రమేష్, తూము చౌదరి, వీరబాబు, కూచిపూడి జగన్, పూణ్చె శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డల జీతాలు పెంచండి...

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త):

గిరిజన హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలు,పోస్టుమాట్రిక్, డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ఈ సందర్భంలో గిరిజన సంఘం కొత్తగూడెం జిల్లా నాయకత్వం స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్దతండలోని ఆశ్రమ గిరిజన పాఠశాలను సందర్శించడం జరిగింది, సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ మాట్లాడుతూ... ఆశ్రమ పాఠశాలలో, గిరిజన హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, కార్మికులు తమ శ్రమను వెచ్చించి గిరిజన బిడ్డల కోసం శ్రమిస్తున్నారు, వారి యొక్క జీవన విధానంలో జరుగుతున్న ఖర్చులకు తగ్గట్టుగా వేతనాలు ఉండకపోవడం, వారి జీవన విధానాల్లో,వారి వేతనాలు సరిపోకపోవడం వల్లనే వాళ్ళు న్యాయమైన పోరాటం చేస్తున్నారు, ఈ పోరాటానికి సభ్య సమాజం మద్దతు ఇవ్వాలని కోరడం జరిగినది.



## నేలకొండపల్లి పిఏసిఎస్ పర్సన్ ఇన్చార్జిగా రాజశేఖర్ బాధ్యతలు స్వీకారం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పర్సన్ ఇన్చార్జిగా అసిస్టెంట్ రిజిస్ట్రర్ సికే రాజశేఖర్ మంగళవారం ఇక్కడి సొసైటీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. డిసిఓ ఆదేశాల మేరకే తాను ఈ బాధ్యతలు చేపట్టినట్లు ఆయన చెప్పారు.

## గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో నిరవధిక సమ్మెసంఘీభావం తెలిపిన ఎటిఎ

అశ్వాపురం,(ప్రభాతవార్త, సెప్టెంబర్ 16

గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్ లలో డైలీ వేజ్, కాంటినిజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా అశ్వాపురం మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాల లో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంటినిజెంట్ సిబ్బంది నిరవధిక సమ్మెకు



దిగారు.వీరు చేస్తున్న సమ్మెకు రాష్ట్ర ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి బట్ట నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పాఠశాలలు,హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ ఉద్యోగుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని,వీరికి పర్మినెంట్ లేదా టైం స్కేల్ కల్పించి న్యాయం చేయాలని,అప్పటివరకు కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని,మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించడంతో పాటు పూర్తి కాలం పనిచేస్తున్న వారికి పూర్తి వేతనాలు ఇవ్వటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.జరుగుతున్న సమ్మెకు సమ్మెకు మా సంఘం తరుపున పూర్తి మద్దతు తెలియచేస్తున్నామని,వారి న్యాయబద్ధమైన పోరాటానికి అండగా ఉంటామని,ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చూపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఉపాధ్యాయులు,ఉద్యోగులు,గిరిజన ఆశ్రమ పాఠశాల సిబ్బంది,డైలీ వేజ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం పిహెచ్ సి లో ఎఎన్ సి క్లినిక్

అశ్వాపురం, (ప్రభాతవార్త సెప్టెంబర్16

అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తుమ్మల చెరువు సబ్ సెంటర్ ప్రాంతానికి చెందిన 30 మంది గర్భవతులను 102 అమ్మ ఒడి వాహనంలో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి ఎ ఎన్



సి పరీక్షలు చేసి అవసరమగు రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది అదేవిధంగా గర్భవతులు తీసుకోవాల్సిన పోషకాహారం, సాధారణ ప్రసవం కావడానికి తీసుకోవలసిన వ్యాయామం వివిధ అంశాల మీద తగిన సూచనలు అందించడం జరిగింది మరియు 102 అమ్మ ఒడి వాహనంలో గర్భవతులను మరల వారి వారి గ్రామాలకు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్,సూపర్వైజర్లు,పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు

## పుట్టిన ప్రతీ బిడ్డకు పోషక ఆహారం అందించాలి.




నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):

పుట్టిన ప్రతీ బిడ్డ కు పోషక ఆహారం ను అందించాలని ఏసీడీపీవో జె.రత్నకుమారి వెల్లడించారు. రాజేశ్వరపురం గ్రామంలోని రైతు వేదిక నందు మంగళవారం కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్ల కు మూడు రోజుల పాటు శిక్షణ శిబిరం ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ రత్నకుమారి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ కు మంచి పోషక ఆహారం చాలా అవసరం అన్నారు. బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్యా అభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే మన వంతు కృషి చాలా అవసరమని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల లో అందించే పథకాల గురించి ప్రతీ ఒక్కరికి వివరించాలని ఆమె సూచించారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె.రమాదేవి, వై.సువర్చల, పి.నాగమణి, కె. పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఆస్పత్రి సీజ్

### - అద్విత ఆస్పత్రిని సీజ్ చేసిన వైద్యాధికారులు

చుంచుపల్లి, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త):

ప్రైవేట్ ఆస్పత్రిలో నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మీ స్పష్టం చేశారు మండలంలోని విద్య నగర్ కాలనీలో ఉన్న అద్భుత ఆసుపత్రిని



మంగళవారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరన్ తో కలిసి తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం, 2010 నిబంధనలను పాటించలేదనే ఆందోళనల కారణంగా విద్యానగర్‌లోని అద్విత ఆసుపత్రిని తనిఖీ సీజ్ చేశారు. గతం లో కూడా ఈ ఆస్పత్రిని మూసివేయించామని, సదరు నిర్వాహకుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని డిఎమ్ అండ్ హెచ్ఓ తెలిపారు. అసలు ఈ ఆస్పత్రికి ఎలాంటి అనుమతులు లేవని, తాత్కాలికంగా నిర్వహిస్తున్నారని, రికార్డులు సరిగా మైంటైన్ చేయడం లేదని, డాక్టర్స్ కూడా లేరని, సిబ్బంది కూడా అరకొరగా ఉన్నారు అన్నారు. ఈ మేరకు చట్టం ద్వారా నిర్దేశించిన ప్రమాణాలను నిర్వహించడంలో ఆసుపత్రి విఫలమైందని, ఫలితంగా ఆ సౌకర్యాన్ని స్వాధీనం చేసుకోవాలని అధికారిక నిర్ణయం తీసుకున్నారని దర్యాప్తులో తేలిందని చెప్పారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం 2010 ప్రకారం... సౌకర్యాలు, సేవల కనీస ప్రమాణాలను నిర్ధారించడానికి అన్ని క్లినికల్ సంస్థల నమోదు, నియంత్రణ కోసం చట్టం అందిస్తుందని, అందుకే సీజ్ చేశామని తెల్పి చెప్పారు.

## కష్మీరీ జలకన్య ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కష్మీరీ జలకన్య ఎగ్జిబిషన్ ను సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పిల్లలు పెద్దలు అందరూ చల్లని సాయంత్రం వేళ సందర్శించి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపి మానసిక ప్రశాంతతను పొందాలని ఆయన కోరారు. ఎగ్జిబిషన్ యజమానులు మాట్లాడుతూ... ఈ ఎగ్జిబిషన్ ను కొత్తగూడెం జిల్లా ప్రజల కోసం ఈసారి ఒక కొత్త వెరైటీ ఉండాలి అనే ఉద్దేశ్యంతో అతి భారీ వ్యయంతో కాశ్మీర్ అందాలు, జల కన్యల విన్యాసాలను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు ఖురేషి, తూము చౌదరి, పూనం శ్రీను, గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు తుమ్మ అప్పిరెడ్డి ఉమామహేశ్వరరాజు అమర్లపూడి బాలశౌరి తంబి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

